షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 335  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  సోమవారం 21 అక్టోబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 335 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## 2028లోపు మళ్లీ కర్ణాటకకు ముఖ్యమంత్రిని అవుతా

- కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి
- ప్రస్తుతం కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న అంతర్గత కలహాలవల్ల ప్రభుత్వం పతనమవుతది
- ప్రజలు కోరుకుంటే తాను ముఖ్యమంత్రిని అవుతా
- వారు తనకు మరో అవకాశం ఇస్తారని నమ్ముతున్నా
- గతంలో కర్ణాటక సీఎంగా తాను చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరిచిపోరు

# వదిలిపెట్టం

- అతనికి మరణ శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి..
- మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడేవారికి అతనికి పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలి
- ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలి కావడం విచారకరం.
- బద్వేల్ ఘటనపై సీఎం చంద్రబాబు



**అమరావతి**

వైఎస్ఆర్ జిల్లా బద్వేల్‌లో ప్రేమోన్మాది పెట్రోల్ దాడి ఘటనలో ఇంటర్ విద్యార్థిని మృతి చెందడంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేసును ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నేరస్థుడికి మరణశిక్ష స్థాయిలో శిక్ష పడేలా చూడాలని ఆదేశించినట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడేవారికి అతనికి పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలని అన్నారు. "వైఎస్ఆర్ జిల్లా బద్వేల్‌లో యువకుడు పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయడిన ఇంటర్ విద్యార్థిని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరం. ఈ ఘటన నన్ను ఎంతగానో కలచివేసింది. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థిని ఒక దుర్మార్గుడి దుశ్చర్యకు బలి కావడం విచారకరం. నిందితుడిని అరెస్టు చేశామని జిల్లా అధికారులు తెలిపారు. ఈ కేసులో వేగంగా విచారణ పూర్తి - మిగతా3లో



## ప్రజలు భయాందోళన చెందేలా ప్రతిపక్షాల వ్యాఖ్యలు

- వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ బకాయిలు ఎందుకు ఇవ్వలేదు
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ అసిస్టెంట్స్‌కు వేతనాలు ఇవ్వలేదు
- గతంలో వైసీపీ చేసిన బకాయిలు ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నెపం నెట్టుతారా
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం**

జిల్లాలో డయేరియాతో 8 మంది చనిపోయారని వైసీపీ చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని.. గుర్ల మండలంలో డయేరియాతో ఒక్కరు మాత్రమే చనిపోయారని.. ఈ విషయాన్ని వైసీపీ రాజకీయం చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విజయనగరంలో మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ బకాయిలు ఎందుకు ఇవ్వలేదు.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ అసిస్టెంట్స్‌కు వేతనాలు ఇవ్వలేదని.. గతంలో వైసీపీ చేసిన - మిగతా3లో

## అధ్యాత్మిక యాత్రకు టూరిజం శాఖ శ్రీకారం

- ఈ నెల 26 నుంచి ప్రారంభం
- పంచారామ క్షేత్రాలు సందర్శించేలా ఒక రోజు టూర్ ప్యాకేజీ
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్



**అమరావతి**

అధ్యాత్మిక యాత్రకు టూరిజం శాఖ శ్రీకారం చుట్టినట్లు ఆ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ నెల 26 నుంచి ప్రారంభం పంచారామ క్షేత్రాలు, కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాలను కలుపుతూ ప్రతి శనివారం అందుబాటులో బస్సులు ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యాటకుల రద్దీ, డిమాండ్ దృష్ట్యా ఆదివారం కూడా బస్సులు ఏర్పాటు చేసే యోచన. రాజమహేంద్రవరం సరస్వతీ ఘాట్ వద్ద టూరిజం శాఖకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం (ఐఆర్ఓ) వద్ద ఉదయం 6 గం.లకు బస్సులు ప్రారంభం.. రాత్రి 7.30 కి ముగియనున్న ప్రయాణం. త్వరలోనే బస్సులు ప్రారంభం. ప్యాకేజీలో పెద్దలకు రూ.1,000, 3-10 ఏళ్ల వయస్సు గల చిన్నారులకు రూ. 800 టికెట్.. ప్రకృతి రమణీయత, అధ్యాత్మిక కలయికగా ఉన్న టూర్ ప్యాకేజీని యాత్రికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన మంత్రి దుర్గేష్. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల సందర్భంగా శాసనసభలో పలువురు ఎమ్మెల్యేల సూచనల మేరకు వారాంతంలో ఉమ్మడి తూర్పుగోదావరిలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలు, పంచారామ క్షేత్రాలను కలిపేలా ఒక రోజు టూర్ - మిగతా3లో



## 99 మంది అభ్యర్థులతో బీజేపీ జాబితా

- బరిలో పలువురు ప్రముఖులు
- మహారాష్ట్రలో నవంబరు 20న అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నెల 22న నోటిఫికేషన్
- తొలి జాబితా ప్రకటించిన బీజేపీ హైకమాండ్
- త్వరలోనే బీజేపీ తన తదుపరి జాబితా విడుదల

# ఇదేమీ రాజ్యం చంద్రబాబూ

- ఇంటర్ విద్యార్థి హత్యపై మండిపడ్డ జగన్
- మహిళలకు, బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకపోతున్నారు..
- ప్రతిరోజూ ఏదో చోట హత్యాచారాలు, హత్యలు, వేధింపులు సర్వసాధారణమైపోయాయి
- ఈ ఘటన వెనుక రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కూడా ఉంది
- ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సింది పోయి నిరంతరం భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారు



**అమరావతి**

లా అండ్ ఆర్డర్‌ను కాపాడలేకపోతున్నారు.. ఇదేమి రాజ్యం చంద్రబాబు అని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విమర్శించారు. మహిళలకు, బాలికలకు రక్షణ కూడా ఇవ్వలేకపోతున్నారు.. ఇదేమి రాజ్యమని మండిపడ్డారు. ప్రతిరోజూ ఏదో చోట హత్యాచారాలు, హత్యలు, వేధింపులు సర్వసాధారణ మైపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బద్వేలులో ఇంటర్ కాలేజీ విద్యార్థినిపై పెట్రోలుపోసి, నిప్పుపెట్టి ప్రాణాలు తీసిన ఘటన అత్యంత హేయం, దుర్మార్గమని అన్నారు. ఇంటర్ విద్యార్థిని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. - మిగతా3లో



## దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తాం

- ఎన్నికల వేళ సూపర్ సిక్స్ హామీలు
- ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు
- త్వరలో జరిగే క్యాబినెట్ భేటీలో ఆమోదం తీసుకుంటామన్న మంత్రి నాదెండ్ల
- ఈ పథకానికి ఏడాదికి రూ.3 వేల కోట్లు ఖర్చవుతుందని వెల్లడి

**అమరావతి**

మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని టీడీపీ కూటమి ఎన్నికల వేళ హామీ ఇచ్చింది. ఇప్పుడా హామీ నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. దీనిపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా... దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తామని వెల్లడించారు. అర్హులైన వారికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా - మిగతా3లో



## పెళ్లికి వెళ్లి వస్తుండగా ఘోర ప్రమాదం..

- పర్ కోచ్ బస్సు, టెంపో ఢీకొన్న ఘటనలో 12 మంది మృతి
- మృతుల్లో ఐదుగురు చిన్నారులు, ముగ్గురు బాలికలు, ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు
- ప్రమాదానికి గల కారణాలపై పోలీసుల ఆరా

# అధ్యాత్మిక యాత్రకు టూరిజం శాఖ శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

ప్యాకేజీకి ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఏపీటీడీసీ ఆధ్వర్యంలో ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్, ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు, బోర్డ్ డైరెక్టర్ల చేతుల మీదుగా బస్సులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ టూర్ ప్యాకేజీ వివరాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పర్యాటకానికి ముఖద్వారమైన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలుత అత్యంత ప్రసిద్ధి చెందిన పురాతన క్షేత్రమైన కోరుకొండ స్వయం భూ శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి దేవస్థానం దర్శించిన అనంతరం రత్నగిరి కొండపై వెలసి భక్తుల కోరికలు తీరుస్తూ కొంగు బంగారంగా నిలిచిన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయ దర్శనం, ఆ తర్వాత పితృముక్తి క్షేత్రంగా, పాదగయ తీర్థంగా పేరొందిన పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయం దర్శించిన పిమ్మట విశాలమైన ప్రాకారాలతో, చాళక్యుల శిల్పకళా నైపుణ్యంతో అలరారుతూ పంచారామ క్షేత్రాల్లో ఒకటైన సామర్లకోటలోని శ్రీ చాళుక్య కుమారరామ భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు దర్శించుకొంటారని తెలిపారు. సామర్లకోట దేవాలయంలో మధ్యాహ్నం అన్న ప్రసాదాలు స్వీకరించిన అనంతరం అత్యంత ప్రాచీన



మహిమాన్విత శివ లింగ క్షేత్రం ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి ఆలయాన్ని యాత్రికులు సందర్శిస్తారని తెలిపారు. ఆ తర్వాత కోనసీమ తిరుపతిగా, ఏడు శనివారాల వెంకన్న దేవుడిగా భక్తులచే కీర్తి పొంది విశేషంగా ఆకట్టుకుంటున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని యాత్రికులు సందర్శించేలా ఒక రోజు టూర్ ప్యాకేజీని నిర్ణయించామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అక్టోబర్ 26 నుండి బస్సులు పర్యాటకులకు అందుబాటులోకి రానున్నాయని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. రాజమహేంద్రవరంలోని సరస్వతీ ఘాట్ వద్ద పర్యాటక శాఖకు సంబంధించిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం (ఐఆర్ఓ) వద్ద ప్రతి శనివారం ఉదయం 6 గంటలకు బయలుదేరే పర్యాటకుల బస్సు కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, సామర్లకోట, ద్రాక్షారామం, వాడపల్లి ఆలయాల మీదుగా రాత్రి 7.00 గంటలకు రాజమహేంద్రవరంలోని హేవలాక్ బ్రిడ్జి దగ్గర పుష్కర్ ఘాట్ కు చేరుకుంటుందన్నారు. అక్కడే పవిత్ర గోదావరి నదికి కన్నుల పండువగా హారతి ఇచ్చే ప్రాంతంలో మంత్ర ముగ్ధ దృశ్యాలను భక్తులు తిలకించేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు. భక్తులు అధ్యాత్మిక ప్రపంచంలో మునిగి తేలేలా కార్యక్రమం పూర్తయిన అనంతరం 7.30 గంటలకు తిరిగి రాజమహేంద్రవరంలోని ఏపీటీడీసీకి చెందిన ఇన్ఫర్మేషన్ అండ్ రిజర్వేషన్ కౌంటర్ కార్యాలయం వద్దకు భక్తులను చేరవేస్తామన్నారు. ఇంతటితో యాత్ర సమాప్తమవుతుందన్నారు. వివరాలకు యాత్రికులు ఐఆర్ఓను సంప్రదించాలని తెలిపారు. 18 మంది సీటింగ్ సామర్థ్యంతో బయలుదేరే బస్సు ఆద్యంతం ప్రకృతి రమణీయత దృశ్యాల నడుమ ప్రయాణించేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. టూరిజం శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెడు తున్న ఈ అధ్యాత్మిక యాత్ర భక్తులకు మానసికోల్లాసాన్ని కలిగించి అధ్యాత్మిక భావనను పెంచుతుందని భావిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అభిప్రాయపడ్డారు.

# ప్రజలు భయాందోళన చెందేలా ప్రతిపక్షాల వ్యాఖ్యలు..

-మొదటిపేజీ తరువాయి

బకాయిలు ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నెపం నెట్టుతారా.. అని ప్రశ్నించారు. ప్రజలు భయాందోళన చెందేలా వైసీపీ నేతల వ్యాఖ్యలున్నాయని మంత్రి కొండపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున మాట్లాడుతూ.. జిల్లాలో డయేరియా కేసుల విషయంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా వైసీపీ నేతల వ్యాఖ్యలు ఉన్నాయని, తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలు కూలిపోయాయని.. ఐదేళ్లలో ఆరోగ్య శ్రీ బిల్లులు చెల్లించారా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఇంత వరకు ఎందుకు గ్రామాన్ని సందర్శించలేదని కిమిడి నాగార్జున నిలదీశారు.

కాగా ఉమ్మడి జిల్లాలో డయేరియా విలయతాండవం చేస్తోంది. గత కొద్దిరోజులుగా వ్యాధి ప్రబలుతున్న తీరు చూస్తుంటే కలుషిత జలాలే కారణమని తెలుస్తోంది. ప్రధానంగా చంపావతి నదీ పరివాహక ప్రాంతాల్లోని గ్రామాల్లో ఈ వ్యాధి బారిన పడుతున్నట్టు తెలుస్తోంది. చంపావతి నదిలో నీరు కలుషితం కావడం, భూగర్భ జలాల్లో ఆ నీరు కలవడం, అదే నీటిని ప్రజలు తాగడం వల్లే డయేరియా వ్యాప్తికి కారణమని ప్రచారం జరుగుతోంది. ఈ ఘటనపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి లోకేష్ స్పందించారు. ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యాధి నియంత్రణతో పాటు మరణాలు సంభవించకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, జిల్లా యంత్రాంగానికి ఆదేశించారు. దీంతో బాధితులను జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరామర్శించారు.

**ఆస్పత్రులు కిటకిట**



జిల్లాలో సీజనల్ వ్యాధులు ముసురుకుంటున్నాయి. జ్వరపీడితులు, డయేరియా, రోగులతో ఆస్పత్రులు నిండిపోతున్నాయి. ఏటా వర్షాకాలం నాటికి వైద్యారోగ్య శాఖ ముందస్తు చర్యలు చేపట్టేది. కానీ ఈ ఏడాది ఆ ప్రణాళిక కొరవడింది. దీనికితోడు గ్రామాల్లో పారిశుధ్య పనులు నిలిచిపోవడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో వ్యాధులు పెరుగుతున్నాయి. మలేరియా శాఖ పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరు తేట తెల్లమైంది. ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ తూతూమంత్రపు చర్యలకే పరిమితమవుతుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**ముందస్తు ప్రణాళిక లేక..**

విజయనగరం జిల్లా కేంద్రాస్పత్రితో పాటు పార్వతీపురం ఏరియా ఆస్పత్రి ఉంది. 11 సామాజిక ఆస్పత్రులు, 60 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) ఉన్నాయి. వేలాది మంది వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఏటా వర్షాకాలంలో ముందస్తుగా సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంపై అధికారులు ప్రణాళిక సిద్ధం చేసేవారు. ప్రమాదకర జ్వరాలు, వ్యాధుల నియంత్రణకు ఎలా ముందుకెళ్లాలి అన్నదానిపై ఉన్నతస్థాయిలో సమీక్షించేవారు. ఆస్పత్రుల్లో అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచేవారు. కానీ, ఈ ఏడాది యంత్రాంగం పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎన్నికల ఏడాది కావడంతో ఎలక్షన్ కమిషన్ పరిధిలో యంత్రాంగం వెళ్లిపోయింది. అందుకే ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసినట్టు అర్థమవుతోంది.

**అదుపులోకి వస్తుంది..**

గుర్లలో డయేరియా అదుపులోకి వస్తోందని, గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగుతోందని విజయనగరం డీఎంహెచ్‌వో భాస్కరరావు తెలిపారు. లక్షణాలు తగ్గుముఖం పట్టి ఇంటికి వెళ్లిన వారి నుంచి కుటుంబసభ్యులకు సోకుతోందని, అందుకే ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించామన్నారు. భూగర్భ జలాలు కలుషితం కావడం వల్లే వ్యాధి సోకినట్టు ప్రాథమిక నిర్ధారణ అయ్యిందని, వ్యాధి అదుపులోకి వచ్చే వరకూ గ్రామంలో వైద్య శిబిరాన్ని కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.


**గత ఐదేళ్లుగా దెబ్బతిన్న గ్రామాలు..**

కాగా గత ఐదు సంవత్సరాలుగా గ్రామాలు దారుణంగా దెబ్బతిన్నాయి. కనీసం పారిశుధ్య పనులు చేపట్టాడానికి వీలులేని పరిస్థితి.. కొన్ని చిన్న పంచాయతీల్లో కనీస స్థాయిలో కూడా నిధులు లేవు. కేంద్రం అందించే ఆర్థిక సంఘ నిధులు కూడా వివిధ పద్దుల కింద ఇతర బకాయిలకు సర్దుబాటు చేశారు. జిల్లాలో 777 పంచాయతీల్లో.. కొన్ని మాత్రమే సొంతంగా నిధులు సర్దుబాటు చేసుకునేవి. మిగతావి గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నాయి. కనీసం పారిశుధ్య కార్మికులకు జీతాలు చెల్లించుకోలేని స్థితిలోకి కొన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

# సజ్జల వర్సెస్ సాయిరెడ్డి

**విజయవాడ :** పాలిటిక్స్‌లో శాశ్వత మిత్రులు.. శాశ్వత శత్రువులంటూ ఉండరు. ఒకప్పుడు నెంబర్ టూ స్థానంలో ఉండే వ్యక్తిని.. దాదాపు కనుమరుగు చేశారంటూ చెప్పుకునే నేత.. ఇప్పుడు ఇరకాటంలో ఉన్నారట. దీంతో అతని ప్రత్యర్థులు హ్యాపీ మూడ్‌లో ఉన్నారనే వార్తలు గుప్పుమంటున్నాయిఅధికారం ఎప్పటికీ శాశ్వతం కాదు. ఎంతటివారికైనా ఇది వర్తిస్తుంది. వైసీపీ హయాంలో అన్నీ తానై వ్యవహరించిన సజ్జల రామకృష్ణారెడ్డి.. ప్రస్తుతం వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. గత ప్రభుత్వంలో సకలశాఖా మంత్రిగా వ్యవహరించిన సజ్జల.. పార్టీలో కొందరని ఎదగకుండా తొక్కేశారట. అదీ.. సొంత పార్టీలో చెందిన నేతను. దీంతో సదరు వ్యక్తి నాడు ఇబ్బంది పడినా.. ప్రస్తుతం వివాదాల్లో ఉన్న సజ్జలను చూసి.. ఆ వర్గం నేతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారట. ఇంతకీ ఎవరా నేత అనే కదా మీ క్వశ్చన్. అదేనండీ.. విజయసాయిరెడ్డి అట. జగన్ తర్వాత రెండో స్థానంలో ఉండి.. ఒకప్పుడు చక్రం తిప్పున సాయిరెడ్డి.. తర్వాత కాలంలో కాస్త ఇబ్బందిపడ్డారట. ప్రస్తుతం సీన్ రివర్స్ కావటంతో.. సాయిరెడ్డి వర్గీయలు హ్యాపీ మూడ్‌లో ఉన్నారనే వార్తలు చక్కెర్లు కొడుతున్నాయివైసీపీ హయాంలో సజ్జల రామకృష్ణారెడ్డి.. అన్ని కార్యక్రమాలనూ చక్కబెట్టారు. ఓ రకంగా చెప్పాలంటే నాటి సీఎం జగన్ తర్వాత అన్నీ ఆయనే అన్నట్లుగా పాలన సాగింది. కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ప్రస్తుతం ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. దీంతో.. సజ్జల వరుస వివాదాల్లో ఇరుక్కుంటున్నారు. నిజం చెప్పాలంటూ ప్రతి వివాదంలోనూ సజ్జల పేరు మార్మోగుతోంది. చివరికి?హీరోయిన్ జెత్వానీ కేసులలోనూ సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆరోపణలు వచ్చాయి. ఆయనే వెనకుండి అన్నీ నడిపించారట. మరోవైపు తెలుగుదేశం కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలోనూ సజ్జల పేరు రావటంతో నాడు చక్రం తిప్పిన నేత కాస్తా.. చక్రవ్యూహంలో చిక్కుకున్నారనేది పొలిటికల్ టాక్.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంలో జరిగిన స్కాములపై విచారణ చేస్తుంటే.. అన్నింటిలోనూ సజ్జల పాత్ర కనిపిస్తోందట. ఏ వివాదాన్ని వెతికినా ఆయన పేరే రావటంతో వైసీపీ శ్రేణులే ముక్కున వేలేసుకుంటున్నారట.





గత ప్రభుత్వ హయాంలో జరిగిన అన్ని స్కాముల్లోనూ.. వైసీపీ అధినేత జగన్‌తో పాటు సజ్జల పేరు తెరపైకి రావటంతో ఓహో ఇంత జరిగిందా అని జనాలు చర్చించుకుంటున్నారు. అధికారంలో ఉండగా సజ్జల రామకృష్ణారెడ్డి.. అన్నీ తానై వ్యవహరించారు. ఓ రకంగా చెప్పాలంటే పెత్తనం చెలాయించారు. జగన్ చుట్టూ కోటరీని ఏర్పాటు చేసి.. అంతకు ముందు జగన్‌కు సన్నిహితంగా ఉన్న వారిని కూడా దూరం చేసేశారట. పార్టీ స్థాపించక ముందు నుంచి జగన్ వెంట ఉన్న విజయసాయిరెడ్డిని కూడా తొక్కేసి అధికారమంతా తన చేతుల మీదుగా నడిపించారని సొంత పార్టీ నేతలే చెప్పుకుంటున్నారట. ఓ రకంగా సజ్జల తీరు వల్లే పార్టీ ఓటమి చెందిందనే వార్తలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. మొదట్నుంచీ విజయసాయిరెడ్డి.. జూ కుటుంబానికి విధేయుడిగా ఉండేవారట. గతంలో జగన్ తోపాటు కేసులు ఎధుర్కొని జైలుకు కూడా వెళ్లారు. నాడు జగన్ తర్వాత స్థానం ఎవరు అంటే.. విజయసాయిరెడ్డి పేరే వినిపించేదట. తర్వాతకాలంలో సజ్జల ఎంట్రీతో సీన్ పూర్తిగా మారిపోయిందని రాజకీయవర్గాలే చెబుతున్నాయి. నంబర్ టూ స్థానం కోసం అప్పటివరకూ ఉన్న విజయసాయిరెడ్డిని.. జగన్‌కు దూరం చేశారని.. ఇందులో సజ్జల రామకృష్ణారెడ్డిదే కీలకపాత్రనే వార్తలు వినిపిస్తున్నాయి. విజయసాయిరెడ్డిపై వచ్చిన అనేక ఆరోపణలకు సజ్జలే కారణమని ఆయన ప్రోద్బలంతోనే అన్నీ క్రియేట్ అయ్యాయని చర్చ కూడా సాగిందట. ఈ నేపథ్యంలో విజయసాయిరెడ్డి.. కొంతకాలంగా పార్టీలో క్రియాశీలకంగా లేకుండా పోయారనే వార్తలు వినిపించాయి. ముఖ్యంగా సాయిరెడ్డిని ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్‌గా తప్పించడంలో సజ్జల పాత్ర ఉందని సొంత పార్టీలోనే చర్చించుకున్నారట. ఒకప్పుడు ఉత్తరాంధ్రకు చెందిన పార్టీ వ్యవహారాలను దగ్గరుండి చూసుకునే విజయసాయిరెడ్డిని.. తొలుత అమరావతికి రప్పించటం సహా గత ఎన్నికల్లో నెల్లూరు నుంచి పోటీ చేయించటంతోనూ సజ్జల పాత్ర ఉందట. దీంతో ఆనాడు తమ నేతను తొక్కేసిన సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇప్పుడు.. వరుస వివాదాల్లో చిక్కుకోవటంతో సాయిరెడ్డి వర్గీయలు పండుగ చేసుకుంటున్నారని టాక్ నడుస్తోంది. ఓ రకంగా చెప్పాలంటూ సజ్జలకు తిక్కకుదిరిందని.. సాయిరెడ్డి అనుచరులు చెప్పుకుంటున్నారట.

## వదిలిపెట్టం..

-మొదటిపేజీ తరువాయి

చేసి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశించాను. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం అంటే....హంతకుడిని త్వరగా, చట్టబద్ధంగా, కఠినంగా శిక్షించడమే. అందుకే ప్రత్యేక కోర్టులో ఫాస్ట్ ట్రాక్ విధానంలో ఈ కేసు విచారణ పూర్తి చేసి నేరస్తుడికి మరణశిక్ష స్థాయి శిక్ష పడేలా చూడాలని అధికారులను ఆదేశించాను. మహిళలు, ఆడబిడ్డలపై అఘాయిత్యాలు చేసేవారికి ఈ ఘటనలో పడే శిక్ష ఒక హెచ్చరికగా ఉండాలని అధికారులకు సూచించాను" అని పేర్కొన్నారు.

**వదిలిపెట్టం..**

బద్వేల్ ఘటనకు కారణమైన నిందితుడిని వదిలేది లేదని మంత్రి సవిత స్పష్టం చేశారు. బాధితురాలి కుటుంబానికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "బాలిక మృతి బాధాకరం. నిందితుడు విఘ్నేశ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతనికి కఠిన శిక్ష పడేలా చేస్తాం. ప్రత్యేక కోర్టులో ఫాస్ట్ ట్రాక్ విధానం ద్వారా కేసు త్వరితగతిన విచారిస్తాం. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది" అని మంత్రి తెలిపారు.

## ఇదేమీ రాజ్యం చంద్రబాబూ..

-మొదటిపేజీ తరువాయి

ఈ ఘటన వెనుక రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు వ్యవస్థల వైఫల్యం కూడా ఉందని జగన్ ఆరోపించారు. ఒక పాలకుడు ఉన్నాడంటే ప్రజలు ధైర్యంగా ఉండాల్సింది పోయి నిరంతరం భయపడే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ మీద కక్ష కొద్దీ తమ పథకాలను, కార్యక్రమాలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రజల మీద కక్ష సాధిస్తున్నారని చంద్రబాబుపై జగన్ మండిపడ్డారు. ఇది అన్యాయం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బాలికలు, మహిళల భద్రతకు పూర్తి భరోసానిస్తూ తీసుకొచ్చిన విప్లవాత్మక "దిశ" కార్యక్రమాన్ని ఉద్దేశపూర్వకంగా నీరుగార్చడం దీనికి నిదర్శనంకాదా అని నిలదీశారు. దీనివల్ల మహిళలు, బాలికల భద్రతను ప్రశ్నార్థకంచేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ' దిశ యాప్‌లో %బాూ% బటన్ నొక్కినా, చేతిలో ఉన్న ఫోన్‌ను ఐదుసార్లు అటూ, ఇటూ ఊపినా వెంటనే కమాండ్ కంట్రోల్ రూంకు, అక్కడనుంచి దగ్గర్లోనే ఉన్న పోలీసులకు సమాచారం వెళ్తుంది.. ఆ వెంటనే పోలీసులు వారికి ఫోన్‌చేస్తారు. వారు ఫోన్ ఎత్తకపోయినా లేదా ఆపదలో ఉన్నట్టు ఫోన్లో చెప్పినా ఘటనాస్థలానికి నిమిషాల్లో చేరుకుని రక్షణ కల్పించే పటిష్ట వ్యవస్థను మీరు ఉద్దేశపూర్వకంగా నీరుగార్చలేదా?' అని ప్రశ్నించారు దిశ' ప్రారంభం మొదలు 31,607 మహిళలు, బాలికలు రక్షణ పొందితే దాన్ని ఎందుకు దెబ్బతీశారు చంద్రబాబు అని మండిపడ్డారు. 1.56కోట్ల మంది డౌన్‌లోడ్ చేసుకుని భరోసా పొందుతున్న దిశపై రాజకీయ కక్ష ఎందుకు అని ప్రశ్నించారు. దిశ కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి ప్రత్యేకంగా 13 పోక్సో కోర్టులు, 12 మహిళా కోర్టులు, ఫోరెన్సిక్ ల్యాబులు ఏర్పాటు చేశామని వైఎస్ జగన్ గుర్తుచేశారు. ప్రత్యేకంగా ప్రతి జిల్లాలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించామని తెలిపారు. 900 బైక్‌లు, 163 బొలేరో వాహనాలను "దిశ" కార్యక్రమం కోసమే పోలీసులకు అందించి పెట్రోలింగ్‌ను పటిష్ట పరిచామని పేర్కొన్నారు. 18 "దిశ" పోలీస్ స్టేషన్లను పెట్టి, 18 క్రైమ్ మేనేజ్‌మెంట్ వాహనాలను సమకూర్చామని.. వీటిని పోలీస్ కమాండ్ కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేశామని చెప్పారు. మా హయాంలో శాంతిభద్రతలపై నేను చేసిన సమీక్ష సమావేశాలలో "దిశ" కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చేవాళ్లమని.. దీంతో పోలీసులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండేవారని అన్నారు. వీటన్నింటినీ నిర్వీర్యం చేసి ఏం సాధించాలనుకుంటున్నారు చంద్రబాబు అని ప్రశ్నించారు. మీరు చేస్తున్నదల్లా మహిళల రక్షణ, సాధికారత కోసం అమలవుతున్న కార్యక్రమాలను, స్కీంలను ఎత్తివేసి, ఇప్పుడు ఇసుక, లిక్కర్ లాంటి స్కాంలకు పాల్పడుతూ పేకాట క్లబ్బులు నిర్వహించడం లాంటివి చేస్తున్నారని అన్నారు. ఇటు పోలీసు వ్యవస్థ కూడా అధికారపార్టీ అడుగులకు మడుగులొత్తుతూ ప్రతిపక్షంపై తప్పుడు కేసులు పెడుతూ వేధింపులకు దిగడమే పనిగా పెట్టుకుంది తప్ప మహిళలు, బాలికలు, చిన్నారుల రక్షణ బాధ్యతలను పట్టించుకోవడంలేదన్నారు. ఇదేమి రాజ్యం చంద్రబాబు అని మండిపడ్డారు.

## దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఇస్తామని చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకానికి ఏడాదికి రూ.3 వేల కోట్లు ఖర్చువుతుందని మంత్రి నాదెండ్ల తెలిపారు. త్వరలో జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ పథకానికి ఆమోదం తీసుకుంటామని పేర్కొన్నారు.

## తిరుమలలో వీఐపీ టికెట్లు అమ్ముకున్న వైసీపీ ఎమ్మెల్సీ.. మాకేం సంబంధం లేదన్న బొత్స






తిరుమలలో వీఐపీ బ్రేక్ దర్శనానికి సంబంధించిన టికెట్లను వైసీపీ ఎమ్మెల్సీ జకియా ఖానమ్ విక్రయించడం ఏపీలో సంచలనం సృష్టించింది. దీనిపై స్పందించిన జకియా.. తాను టీడీపీలోకి చేరుతున్నానని తెలిసి వైసీపీ నేతలు తనపై కుట్రలు పన్నారని ఆరోపించారు. అయితే ఈ వార్తలను వైసీపీ సీనియర్ నాయకులు బొత్స ఖండించారు. జకియా ఖానమ్‌తో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ జకియా ఖానమ్ ఇప్పుడు వైసీపీలో లేరని బొత్స సత్యనారాయణ తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆమె టీడీపీలోకి వెళ్లిపోయారని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో ఆమె మంత్రి నారా లోకేశ్‌తో భేటీ అయ్యారని చెప్పారు. తిరుమలలో వీఐపీ టికెట్లు ఆమె అమ్ముకున్నట్లు వచ్చిన ఆరోపణలతో తమకేమీ సంబంధం లేదని స్పష్టం చేశారు. బెంగళూరుకు చెందిన సాయికుమార్ అనే వ్యక్తికి వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను వైసీపీకి చెందిన ఓ ప్రజాప్రతినిధి అధిక ధరకు విక్రయించారు. వైసీపీ ఎమ్మెల్సీ జకియా ఖానం సిఫారసు లేఖపై అతనికి ఆరు వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లను అమ్మారు. అయితే ఈ టికెట్ల కోసం రూ.65వేలు తీసుకున్నారు. దీనిపైనే సాయికుమార్ అనే వ్యక్తి టీటీడీ అధికారులకు ఫిర్యదు చేశాడు. విచారణలో బ్లాక్‌లో వీఐపీ టికెట్లు విక్రయించినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులకు టీటీడీ విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు చేసింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఏ1గా జకియా పీఏ చంద్రశేఖర్, ఏ2గా ఎమ్మెల్సీ జకియా ఖానం, ఏ3గా ఎమ్మెల్సీ పీఆర్వో కృష్ణతేజ పేర్లను చేర్చారు. తిరుమల వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్లను బ్లాక్‌లో విక్రయించారని తనపై వచ్చిన ఆరోపణలపై ఎమ్మెల్సీ జకియా ఖానం స్పందించారు. తాను టీడీపీ చేరబోతున్నాని తెలుసుకుని వైసీపీ నేతలు తనపై కుట్ర పన్నారని ఆరోపించారు. అందులో భాగంగానే తన లెటర్‌ను దుర్వినియోగం చేశారని అన్నారు. తన లెటర్‌ను డబ్బులకు ఇచ్చిన విషయం తెలియదని అన్నారు. పోలీసులు సమాచారం ఇవ్వడం వల్లే ఈ విషయం తనకు తెలిసిందని తెలిపారు. నిజాయితీగా ఉండేవారికి వైసీపీలో గౌరవం లేదని ఆరోపించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జరుగుమల్లి వెలుగంతా మాయే....!

ముగ్గురు వీఓఏలను తీసేసినా ఆగని అవినీతి
పాత చెక్కులు రూపంలో సుమారు లక్ష రూపాయల నిధులు డ్రా
ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు
కూటమి ప్రభుత్వంలో నూతనంగా వీవోఏలు నియామకం



(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, అక్టోబర్ 20)
జరుగుమల్లి మండలం పరిధిలోనే పరిధిలోని చింతలపాలెం జరుగుమల్లి గ్రామపంచాయతీలలో వెలుగు ఆఫీసులో పనిచేస్తున్న వివోఏల ను తొలగించారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వారి హవా మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతుంది. అయితే ముగ్గురు వివోఏలు తమ పదవుల నుంచి సంబంధిత అధికారులు తొలగించిన తర్వాత కూడా సుమారు కేంద్రంలోని సిండికేట్ బ్యాంకు వద్ద నుంచి లక్ష రూపాయల ప్రభుత్వ నిధులు అక్రమంగా డ్రా చేశారని పాత చెక్కుల రూపంలో ఆ నగదును డ్రా చేయటం డ్వాక్రా మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు ఈ డబ్బులు డ్రా చేసినప్పుడు వీరికి కన్ఫ్యూషన్ అధికారి ఎవరు బ్యాంకులో ఏ అధికారి సహకరించిడో వెలుగు కార్యాలయంలో అధికారులు వీరికి వత్తాసు పలికి సహకరించిన అధికారులు ఎవరు అన్న విషయాలు కాస్త లోతుగా దర్యాప్తు చేసినట్లయితే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తాయని డ్వాక్రా మహిళలు చెప్పుకుంటున్నారు. రూ.50 లక్షలు అదనంగా కట్టించుకున్నారు. మండల కేంద్రమైన జరుగుమల్లి గ్రామపంచాయతీ పరిధిలో డ్వాక్రా సంఘాల మహిళలు 23 నెలలు ప్రభుత్వ రూల్స్ ప్రకారం కట్టించుకోవాల్సి ఉంది. ప్రతి నెల అందుకు సంబంధించిన పగదు మహిళలు కడతారు మరొక నెల అధరముగా అన్ని డ్వాక్రా సంఘాల గ్రూపు మహిళలు సుమారు 35 గ్రూపులు దాకా ఉన్నప్పటికీ ఒక నెల అదనంగా 50 లక్షల రూపాయలు నగదు ఎందుకు కట్టించుకున్నారని, డ్వాక్రా మహిళలు బోరుమని విలపిస్తున్నారు. (తరువాయి 4లో...)

# కనిగిరిలో నేటి నుంచి ప్రజాదర్బార్



## మూడు రోజులు నిర్వహించనున్న ప్రజాదర్బార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, అక్టోబర్ 20)
ప్రజా సమస్యల పరిష్కారం కోసం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. సోమవారం నుండి బుధవారం వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తారు. సోమవారం ఉదయం కనిగిరి మండలం, సాయంత్రం హనుమంతునిపాడు మండలంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం పామూరు మండలం, మధ్యాహ్నం పీసీపల్లి మండలంలోనూ, బుధవారం ఉదయం వెలిగండ్ల, సాయంత్రం సిఎస్‌పురం మండలాల్లో ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు. జిల్లా, నియోజకవర్గ స్థాయి అధికారులతో పాటు స్థానిక అధికారులు ఈ ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఎమ్మెల్యే ఉగ్ర అద్యక్షతన జరిగే ఈ ప్రజాదర్బార్ ఆయా మండలాల మండలపరిషత్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సోమవారం కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రజాదర్బార్‌కు మున్సిపాల్టీ పరిధిలోని అధికారులు, ప్రజలు హాజరు కానున్నారని, కనిగిరి పట్టణ ప్రజలు కూడా తమ సమస్యల పరిష్కరించుకోవచ్చని ఎమ్మెల్యే వెలుగు ప్రతినిధికి తెలిపారు. ప్రజాదర్బార్‌లో సమస్యల పరిష్కారంకు వచ్చే వారు వారు తీసుకువచ్చే అర్జీ జిరాక్స్ కాపీని తెచ్చుకోవాలన్నారు. సమస్య పరిష్కారం అవుతుందా, కాదా అయితే ఎప్పటి లోపు అవుతుందనే విషయాన్ని కూడా అర్జీదారులకు తెలపనున్నారు. భూ సమస్యలతో పాటు ఇతరత్రా సమస్య ల పై ప్రజా దర్బార్‌లో అర్జీలు ఇవ్వవచ్చని అధికారులు తెలిపారు. కనిగిరిలోనే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఉగ్ర సోమవారం నుండి ప్రారంభిస్తున్నారు. ఈ ప్రజాదర్బార్ కార్యక్రమం సత్ఫలితాలిస్తే జిల్లాలోని మిగతా నియోజకవర్గాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు ప్రజాదర్బార్ నిర్వహించే అవకాశాలున్నాయి. కనిగిరి నియోజకవర్గంలో జరిగే ప్రజాదర్బార్‌ను ఆయా మండలాల ప్రజలతో పాటు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# బింగినపల్లి రక్షిత మంచినీటి ట్యాంకు చుట్టూ ఆక్రమణలు

యథేచ్ఛగా ట్యాంక్ స్థలం ఆక్రమణ
బంకు పెట్టి అమ్ముకుంటున్న దృశ్యం
ఆ ప్రదేశంలోనే చెత్తాచెదారం
పట్టించుకోని గ్రామపంచాయతీ
కుప్పకూలే పరిస్థితుల్లో వాటర్ ట్యాంక్
ఎంపీడీవో మీరైనా చర్యలు తీసుకుంటారా

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 20)
మండలంలోని బింగినపల్లి గ్రామపంచాయతీ నడిబొడ్డున రక్షత మంచినీటి ట్యాంక్ ఉంది ఆ ట్యాంకు పక్కనే ఒక బొంకు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేస్తున్నారు. బంకు పరిసర ప్రాంతం వెనుక భాగంలో చెత్తాచెదారం చేరి ముళ్ళ చెట్లతో ప్రజలకు దర్శనమిస్తున్నాయి. అక్కడ దుర్గంధం మితిమించి వెదజల్లుతుంది. ఏ క్షణాన వాటర్ ట్యాంక్ కుప్పకూలుతుందోనని ప్రజలు భయాందోళన కు గురి అవుతున్నారు అసలు వాస్తవానికి ట్యాంకు ప్రక్కన బొంకు పెట్టమని ఎవరు పర్మిషన్ ఇచ్చారు. ఎందుకు పెట్టినారు అన్న ప్రశ్నలు ప్రజల్లో సందేహం వ్యక్తం అవుతుంది. అధికారులు కూడా చూస్తూ పోతున్నారే తప్ప చర్యలు తీసుకున్న సంబంధిత అధికారులు ఏ ఒక్క అధికారి కూడా లేడు. ఇటీవల నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సింగరాయకొండ మండల ఎంపీడీవో , ఈ విషయంపై వెంటనే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ ఈఓఆర్డిఓ వెంటనే స్పందించి ట్యాంకు ప్రక్కనే ఉన్న బంకు తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఏ క్షణాన ప్రమాదం పొంచి ఉందని ప్రజలు చెప్పుకుంటున్నారు. ట్యాంకు ప్రక్కన బొంకు నియమించి వారి వ్యాపారం చేసుకున్న తర్వాత అక్కడ చెత్తాచెదారం బొంకు వెనక్కి వేస్తూ దుర్వాసన ప్రతిరోజు రావడంతో ఇక్కడ ప్రజలు ఆ వాసన శాపంగా మారింది. ఇప్పటికైనా ప్రకాశం జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సింగరాయకొండ ఎంపీడీవోకి ఆదేశాలు జారీ చేసి బింగినపల్లి గ్రామం నడి బొడ్డున (తరువాయి 4లో...)



# పోలీసు అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయండి

- ఎస్పీ ఏ ఆర్ దామోదర్
- జిల్లాలో ఈ నెల 21 నుండి 31వ తేదీ వరకు
- పోలీసు అమర వీరుల వారోత్సవాలు
- ఘనంగా నిర్వహించేందుకు సంసిద్ధమైన జిల్లా పోలీసుశాఖ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 20)
పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏటా నిర్వహించే పోలీసు అమర వీరుల వారోత్సవాలు ఈ నెల 21 నుండి అట్టహాసంగా ప్రారంభంకానున్నాయని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల సేవలను కొనియాడుతూ ఈ వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ సిద్ధమయ్యింది. ప్రకాశం జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ వారోత్సవాలు నిర్వహించనున్నారు.

విధి నిర్వహణలో అసువులు బాసిన అమర పోలీసుల్ని గుర్తు చేసుకోవడంతో పాటు సమాజంలో పోలీసుల కీలకమైన పాత్ర, విధులు,త్యాగాలు గురించి ప్రజల్లో అవగాహన తీసుకురావడమే ముఖ్య ఉద్ధేశ్యంగా ఈ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది ఎస్పీ తెలిపారు. 1959వ సంవత్సరం, అక్టోబర్ 21వ తేదీన దేశ భద్రత కోసం పదిమంది సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు భారత్, చైనా సరిహద్దుల్లో ఉన్న లడక్ లోని ఆక్సాయ్‌చిన్ వద్ద విధులు నిర్వహిస్తూ ఉండగా భారీ సంఖ్యలో చైనా సైనికులు భారత్ సరిహద్దుల్లోకి చొరబడి ఒక్కసారిగా మన సీఆర్‌పీఎఫ్ జవాన్‌లపై విరుచుకుపడ్డారు. సంఖ్యా బలం తక్కువుగా ఉన్నప్పటికీ భారత్ జవాన్‌లు ఆత్మస్థైర్యంతో చైనా సైనికులను ఎదురిస్తూ, చివరి రక్తం బొట్టు వరకు పోరాడారు. దేశం కోసం అసువులు బాశారు. ఈ ఘటన పురస్కరించుకుని ప్రతీ ఏటా అక్టోబర్ 21వ తేదీ పోలీసుల అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నాం.

**21న అమరవీరుల సంస్మరణ దినం...**

**పోలీసు అమరులకు నివాళులు, శ్రద్ధాంజలి :** ఈ నెల 21 న స్థానిక పోలీసు అమర వీరుల స్థూపం వద్ద ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపియస్ గారి ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినం నిర్వహించనున్నారు. మావోయిస్టులు, ఉగ్రవాదులు, తదితర అసాంఘిక శక్తులతో పోరాటమే గాక విధి నిర్వహణలో భాగంగా కీలక విధులు నిర్వర్తించి ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ నివాళులు (తరువాయి 4లో...)



# బింగినపల్లి రక్షిత మంచినీటి ట్యాంకు చుట్టూ ఆక్రమణలు



వాటర్ ట్యాంక్ పక్కన ఆక్రమించుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో బంకును తొలగించి ఆ ప్రదేశంలో ఉన్న చెత్త చదరాన్ని తొలగించి ముళ్ళ చెట్లను తీసి వేయించి పరిశుభ్రత పాటించే విధంగా సంబంధిత శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సింగరాయకొండ ఎంపీడీవో ఎంతవరకు స్పందిస్తారో వేచి చూడాలి.

# జరుగుమల్లి వెలుగంతా మాయే....!

ఈ నగదు ఎవరు కట్టించుకోమన్నారు అదనముగా ఎందుకు కట్టినారు కట్టించుకోమని చెప్పినా అధికారి ఎవరు ఆ నగదు బ్యాంకులో జమ చేసేరా లేదా వెలుగు కార్యాలయంలోనే ఎవరైనా మింగేసారా అధికారులు సపోర్టు లేకుండా డ్వాక్రా సంఘాల మహిళల వద్ద ఒక నెల అదనముగా ఎంతకు కట్టించుకోవాల్సి వచ్చింది. అంత పెద్ద మొత్తంలో నగదు కట్టించుకున్న ఆ సొమ్ము ఇప్పుడు ఎక్కడ ఉంది. అన్న విషయాలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరొక లక్ష రూపాయలు కూడా ఈ మధ్యకాలంలోనే అన్యకాంతం అయ్యాయని మహిళా సంఘాలు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా ప్రకాశం జిల్లా జరుగుమల్లి వెలుగు కార్యాలయం అవినీతి ఊబిలో కూరుకు పోయిందని, పలు రాజకీయ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకొని సమగ్ర విచారణ చేపట్టినట్లయితే ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తాయని రాజకీయ విశ్లేషకులతో పాటు పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు కూడా చెప్పుకుంటున్నారు.

# పోలీసు అమరవీరుల వారోత్సవాలను జయప్రదం చేయండి

అర్పించనున్నారు. స్మృతి పరేడ్ నిర్వహించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు.

**పోలీస్ అమరవీరుల స్వగ్రామల సందర్శన :** 22 నుండి 30 వ తేదీలలో పోలీసు అధికారులు, సిబ్బంది పోలీసు అమరుల గ్రామాలు, పట్టణాలు సందర్శించనున్నారు. వారు చదివిన పాఠశాలు, కళాశాలకు వెళ్లి అమరుల ఫోటోలు పెట్టి నివాళులు అర్పించేలా సూచించారు. అమరవీరుల గ్రామంలో ఏదైనా పాఠశాల లేదా రోడ్డు, తదితర అభివృద్ధి పనులకు అమరుల పేర్లు పెట్టేలా గ్రామస్తులకు సూచనలివ్వడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పోలీసు అమరులు చేసిన గొప్ప పనుల వివరించి వారి ఫోటోలకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించడం... వారి సేవలను కొనియాడనున్నారు.

**దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన చిత్రాలు ప్రదర్శన**

22 నుండి 31వ తేదీ వరకు దేశభక్తిని తెలిపే ఓపెన్ థియేటర్ లలో సమాజ భద్రత కోసం అసాంఘిక శక్తులను అణచివేస్తూ త్యాగం, పరాక్రమాలు కనపరిచే పోలీసు దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన చిత్రాలను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శింపనున్నారు. దేశభక్తిని తెలిపే సందేశాత్మకమైన దేశభక్తి చిత్రాలు ప్రదర్శిస్తారు. ప్రతి పోలీస్ స్టేషన్ల పరిధిలో ముఖ్యమైన కూడళ్ళ వద్ద పోలీస్ అమరవీరులకు సంబంధించిన బ్యానర్స్ ,హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ప్రదర్శించబడతాయి.

**వక్తృత్వపు పోటీలు**

24 నుండి 27వ తేదీ వరకు పాఠశాలు, కళాశాలల్లోని విద్యార్థులకు, పోలీస్ పిల్లలకు వక్తృత్వపు పోటీలు నిర్వహణ.

**ఓపెన్ హౌస్ ప్రదర్శన**

26 నుండి 31వ తేదీలలో ఒంగోలులోని పోలీసు కళ్యాణమండపంలో పోలీసులు ఆయుధాలు, పరికరాలు, సాధనాలు మరియు సాంకేతిక ఉపకరణాలతో ఓపెన్ హౌస్ ప్రదర్శన నిర్వహించి విద్యార్థులు, ప్రజలకు అవగాహన చేయనున్నారు. అలాగే సబ్ డివిజన్, సర్కిల్ కార్యాలయాలు, పోలీసు స్టేషన్ల స్థాయిలో కూడా ఓపెన్ హౌస్ నిర్వహణ.

**మెడికల్ క్యాంప్, బ్లడ్ డొనేషన్ క్యాంప్**

28వ తేదీన మెడికల్ క్యాంప్, బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహణ. జిల్లా హెడ్ క్వార్టర్స్, అన్ని సబ్ డివిజన్లలో క్యాంపులు నిర్వహిస్తారు.

**సెమినార్, ఉపన్యాసాలు**

29వ తేదీన అందరూ ఎస్‌డిపిఓ, సిఐ పోలీసుల త్యాగాలపై ప్రముఖ వ్యక్తుల ద్వారా ఆన్‌లైన్‌లో సెమినార్, ఉపన్యాసాలను నిర్వహించడం జరుగుతుంది. 30 తేదీన ఎస్‌డిపిఓ, సిఐ, ఎస్ఐ, ఏఎస్పీ (ఏఆర్) పోలీసు అమరుల కుటుంబాల్లోని ప్రత్యేక విజయాలు సాధించిన వారికి సన్మానం చేయడం, వారి సేవలను ప్రశంసించనున్నారు. 31వ తేదీన న్యూస్ పేపర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించడం ద్వారా "రాష్ట్రీయ ఏక్తా దివస్" నిర్వహించడం. ఈ నెల 31వ తేదీన పోలీసు అమర వీరుల వారోత్సవాలు ముగియనున్నాయని ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే పల్లె పండుగ లక్ష్యం

సర్పంచ్ పెరికె సుఖదేవ్



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, అక్టోబర్ 20)

గ్రామాల అభివృద్ధే పల్లె పండుగ లక్ష్యమని గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ (బూన్) అన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గొట్లగట్టు గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాలతో సర్పంచ్ పెరికే సుఖదేవ్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల పై గ్రామస్థులు, నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బ్రహ్మనాయుడు, టిడిపి నాయకులు సుబ్బయ్య, తిరుపతయ్య, వేముల శ్రీను, పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

సర్పంచ్ కామసాని వెంకట సుబ్బారెడ్డి



(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, అక్టోబర్ 20)

తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని నాగరాజకుంట సర్పంచ్ కామసాని వెంకట సుబ్బారెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని నాగరాజకుంట గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా తాము పని చేస్తామన్నారు. గ్రామస్థులకు ఉపయోగపడే పనులను పార్టీలకు అతీతంగా చేయడం జరుగుతుందన్నారు. గత వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దొడ్డి లింగారెడ్డి, వార్డు మెంబర్ ఏ వేంకటేశ్వరరెడ్డి, ఫీల్డ్ టెక్నికల్ అసిస్టెంట్ సిరాజ్, ఏపీవో, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ పెద్దలు ఈదర అయ్యపురెడ్డి, మొండెద్దు చెంచిరెడ్డి, పునుగోటి వెంకటేశ్వరరెడ్డి, కె మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన సంక్షేమ సంఘం ఎంపిక










(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 20)

శాలివాహన సంక్షేమ సంఘం ఎంపిక సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నెల్లూరు రూరల్, కొత్తూరు అంబాపురంలో శాలివాహన కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సమావేశంలో గత సంఘం చేసిన అనేక అవకతోకలను ప్రస్తావిస్తూ వాటిని పునరావృతం కాకుండా, కొత్త సంఘం పారదర్శకంగా వ్యవహరించాలని సుమన్ తెలిపారు. గత సంఘం బైలాలో పలు అంశాలను సంఘం ప్రస్తావిస్తూ, సంఘ సభ్యుల అభిప్రాయాలను అడిగి వారి యొక్క సలహాలను తెలుసుకున్నారు. ఈరోజు జరిగిన సంఘంలో మొత్తం 83 మందిని ఎంపిక చేయగా వారిలో ముఖ్యంగా ప్రెసిడెంట్, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులతోపాటు మొత్తం 83 మంది సభ్యులను ఎంపిక చేశారు. మిగిలిన 17 మంది సభ్యులను కూడా త్వరలో ప్రకటిస్తారు. ఎంపిక ప్రశాంత వాతావరణంలో జరగడంతో సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రెసిడెంట్ మాట్లాడుతూ ఎంపికైన సభ్యుల పేర్లు వివరించారు. శాలివాహన సంఘం గౌరవ అధ్యక్షుడిగా మధుసూధనరావు, బెజవాడ ఆదిశేషయ్య ఎంపికయ్యారు. అధ్యక్షుడిగా లక్ష్మయ్య ఎంపిక కాబడ్డారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుమన్ ఎంపికయ్యారు. కోశాధికారిగా రఘురామయ్య ఎంపికయ్యారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 46 మండలాలకు సంబంధించి మొత్తం 83 ఎంపిక చేసినట్లు సంఘం ప్రెసిడెంట్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో 46 మండలాలకు సంబంధించిన శాలివాహన కుమ్మరి, సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 20)

మండలంలోని సోమేపల్లి, రాజుపాలెం గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా రూ.15 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డుకు యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు గొట్టిగుండాల మహేష్‌రెడ్డిని పరామర్శించిన చేజర్ల

(షణ్ముఖ వెలుగు, కోవూరు, అక్టోబర్ 20)

కోవూరు మండలం పడుగుపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిగుండాల మహేష్ రెడ్డి, దుండగులు దాడిలో గాయపడి, నెల్లూరు లోని జి కే హాస్పటల్ చికిత్స పొందుతుండగా, వారిని ఈరోజు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి గారు పరామర్శించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటురు విజయ్, మూమిడి మురళీ కృష్ణ తదితరులు ఉన్నారు.





# బదిలీ పై వెళుతున్న పోలీసులకు ఘన వీడ్కోలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 20)

మండల కేంద్రమైన ఉలవపాడు పోలీస్ స్టేషన్ నందు ఆదివారం విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ కిషోర్, రామకృష్ణలకు ఎస్ఐ కె అంకమ్మ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారికి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి తగిన సూచనలు చేశారు.

# ఉపాధ్యాయులు జాతీయ స్ఫూర్తితో పాఠాలు బోధించాలి









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 20)
ఉపాధ్యాయులు జాతీయ స్ఫూర్తితో పాఠాలు బోధించి విద్యార్థులను తీర్చిదిద్దాలని క్విస్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. ఒంగోలులోని క్విస్ విద్యాసంస్థల్లో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ ఆంధ్రప్రదేశ్ విభాగం వారి ఆధ్వర్యంలో ప్రాంత అభ్యాస వర్గ (స్టేట్ ఫ్యాకల్టీ ట్రైనింగ్) ఆదివారం నిర్వహించారు. ఈ శిక్షణకు రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి అధ్యక్షత వహించారు. జాతీయ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, అఖిల్ భారతీయ రాష్ట్రీయ సౌక్షిక్ ముఖ్య వక్త, విశిష్ట అతిథి గా గుంత లక్ష్మణ్ జీ హాజరయ్యారు. క్విస్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, దక్షిణ మధ్య భారత ప్రముఖ్ ప్రొఫెసర్ ఎన్ కిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి రంగనాథ్, రాష్ట్ర స్టడీ సర్కిల్ ఇంచార్జి ప్రొఫెసర్ రంజని, క్విస్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్ బాబు ప్రారంభ సెషన్‌లో అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ దేశానికి ఉపాధ్యాయులందరూ జాతీయ స్ఫూర్తితో పాటు తమ సబ్జెక్టులో అద్భుతమైన నైపుణ్యాలు కలిగి ఉండి విద్యార్థులు తమ సబ్జెక్టులలో ప్రతిభ కనబరచే విధంగా పనిచేయాలని కోరారు. ప్రధాన వక్త గుంత లక్ష్మణ్ జీ మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అగ్రగామి ఉపాధ్యాయ సంస్థ అని, భారతదేశంలో ప్రాథమిక దశ నుండి ఉన్నత విద్యా సంస్థల వరకు 15 లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. 2047 నాటికి భారతదేశాన్ని విశ్వగురువుగా మార్చేందుకు ముఖ్యంగా విద్యావ్యవస్థ, ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని లక్ష్మణ్ అన్నారు. పరిశ్రమ, వ్యవసాయం, గృహనిర్మాణం, ఆరోగ్యం వంటి రంగాలలో దేశాభివృద్ధికి, సమాజ అవసరాలకు సరిపోయేలా భారతీయ విద్యా వ్యవస్థకు సరిపోయేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020ని తీసుకు వచ్చిందన్నారు. మరిన్ని ఉద్యోగాలను సృష్టించడం, దేశంలో పేదరికాన్ని నిర్మూలించడం, భారతీయ విద్యా వ్యవస్థను ఆధునీకరించడంలో ప్రాచీన భారతీయ విజ్ఞాన వ్యవస్థ, భారతీయ వారసత్వాన్ని ఉపయోగించాలని లక్ష్మణ్ జీ సూచించారు. డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు, రాష్ట్ర, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు రాష్ట్ర శిక్షణా శిబిరానికి హాజరయ్యారు.

## రోడ్డుపై గుంతలు పూడ్చాలి

### సిపిఎం జయప్రకాష్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ప్రజలు నిరసన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 20)
ఒంగోలు నగరం 50 డివిజన్ జయ ప్రకాష్ కాలనీ ఎక్స్ టెన్షన్‌లో రోడ్డుమీద గుంతలు పూడ్చాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తూ సిపిఎం జయప్రకాష్ కాలనీ శాఖ ఆధ్వర్యంలో ప్రజలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ మాట్లాడుతూ వర్షాల వలన రోడ్డు మీద గుంతలు ఏర్పడి ప్రజలు నడవడానికి వీలు లేకుండా ఉంది . అక్కడ ప్రజలు కూలి పనులు చేసుకుని జీవించేవారు రోడ్డు మీద సుమారు 7 గంటల ఏర్పడ్డాయి. రెండు గుంతల పెద్దలుగా ఉన్నవి. వీటికి మున్సిపల్ అధికారులు మట్టి తోలిస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. అదే విధంగా జయప్రకాష్ కాలనీ రోడ్డు వేయమని అనేకసార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు చెప్పిన రోడ్డు వేయలేదు తక్షణం రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బాబు, సురేఖ నవమ్మ, మరియమ్మ, మోహన్‌రావు, లీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## 52వ డివిజన్‌లో మాబాషా ఆధ్వర్యంలో తాగు నీటి సరఫరా





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 20)
గత వారం రోజులుగా నెల్లూరు నగర వ్యాప్తంగా తాగునీటికి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో.. ప్రజలకు తాగునీరు అందించేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుకొచ్చింది. నెల్లూరు 52 వ డివిజన్ రంగనాయకుల పేటలో నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సూచనల మేరకు..వైసీపీ నేత మాభాష ఆధ్వర్యంలో మంచినీటి ట్యాంకర్ల ద్వారా ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా కార్యక్రమం చేపట్టారు. ట్యాంకర్ల ద్వారా అందిస్తున్న నీటిని పట్టుకొంటూ.. ప్రజలు తాగు నీటి కొరతను అధిగమిస్తున్నారు. వైసీపీ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్ , ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మహబూబ్ బాషా, వై సి పి నాయకులు జలీల్, హరున్, సల్మా తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా దీపావళి టపాసులు

### అంగడి పై రైడ్ చేసిన ఎస్ఐ శ్రీరామ్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 20)
ఈ నెల 20వ తేదీన ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో కనిగిరి టౌన్‌లో బొడ్డుచావిడి వద్ద గల రామాలయం వీధిలో లివలరాం తండ్రి పేరు దేవారం (26) మార్వాడి రాజస్థాన్ అను వారి ఫాన్సీ షాపులో ప్రభుత్వం నుండి ఎటువంటి పర్మిషన్లు తీసుకోకుండా అక్రమంగా దీపావళి టపాసులను నిలువచేసి విక్రయిస్తున్న దుకాణదారున్ని కనిగిరి ఎస్ఐ టి శ్రీరామ్ వారి సిబ్బందితో కలిసి దాడి చేసి సుమారు రూ.87,440ల విలువచేసే క్రాకర్స్, టపాసులను సీజ్ చేసి దుకాణదారుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పట్టణంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా అక్రమంగా దీపావళి టపాసులను నిల్వ ఉంచిన, విక్రయించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దుకాణదారులకి కనిగిరి సీఐ, ఎస్ఐ తెలిపారు.

## గిరిజనులకు భూమి, పాస్ పుస్తకాలు ఇచ్చిన అధికారులు

### అదే భూమిని కంచ పరంబోకు అని చెబుతున్న అధికారులు




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్‌ఛార్జి, అక్టోబర్ 20)
తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం తనియాలి పంచాయతీలోని యానాది కాలనీ నందు ఆదివారం యానాదుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ డిప్యూట్ కలెక్టర్ జిసి సరస్వతమ్మ పాల్గొన్నారు. తనియాలి పంచాయతీలో సర్వే నెంబరు 1లో ఎస్టీలకు ఎస్సీలకు కలిపి సీజేఏ ఎఫ్ ఎస్ సొసైటీలో కొంత భూమిని గవర్నమెంట్ యానాదులకు పట్టాలు ఇచ్చి ఉన్నారు. గత కొంతకాలం తర్వాత సొసైటీను రద్దుపరిచారు. రద్దు పరిచిన అనుభవిస్తున్న యానాదులకు ఇప్పటివరకు ఎలాంటి పట్టా పాస్ బుక్కులు ఇవ్వకుండా వన్ బి తో సరిపెట్టుకుంటున్నారు. మేమందరం కలిసికట్టుగా అధికారులు నిలదీయగా ఆ భూమి ఇప్పుడు కంచి పురంబోకు అని అంటున్నారు 45 సంవత్సరాలు అనుభవం ఉన్న మాకు గతంలో సీజేఎఫ్ ఎస్ కింద పట్టా పాస్ బుక్కులు కూడా ఉన్నాయి. ఏ జీవో ప్రకారం సొసైటీ భూములు పంచె పోరంబోకులు అయ్యాయో మాకు సమాచార హక్కు చట్టం ద్వారా తెలియజేయాలని తాసిల్దార్ కు ఆర్డిఓ కి విన్నవించుకున్నము. ఎవరు మాకు సరైన సమాచారం ఇవ్వలేదు కనుక మాయానాదులకు సరైన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న అధికారులకు ఒకటే హెచ్చరిక నవంబర్ 5వ తేదీ లోపల మా సమస్యలు పరిష్కరించకుంటే గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో యానాదులందరూ ఏకమై దొరవారి సత్రం తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిసిసి రిటైర్డ్ మేనేజర్ పెంచలయ్య, గ్రామీణ సేవా సంఘం అధ్యక్షులు వేనాటి మునికృష్ణారెడ్డి, అభ్యుదయ ఫౌండేషన్ ట్రస్ట్ నరేష్, సిసిఆర్డిఎస్ అధ్యక్షులు మునెయ్య, బాలకృష్ణ, దొరవారి సత్రం మండలం గిరిజన మోర్చా అధ్యక్షురాలు సరస్వతి, బత్తయ్య, యానాదులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నూర్ బాషా సంఘం నాయకుడు

### పింఛన్ లేక అల్లాడుతున్న నిండు గర్భిణీ దివ్యాంగురాలికి భరోసా



(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 20)
గత కొంత కాలం నుండి వికలాంగుల పింఛన్ రాక, కుటుంబ పోషణ జరగక, నిండు గర్భిణీని ఆదుకోండి అనే కథనానికి నూర్ బాషా సంఘం స్పందించింది. కంభం మండలం నూర్ భాష సంఘం అధ్యక్షుడు డి.ఖాదర్ వలీ(చమన్) మానవత్వంతో కంభం పట్టణంలో నిరు పేద, వికలాంగురాలు ఎస్‌డి భానుబి బేగం ఇంటికి వెళ్ళి 2 నెలల నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ డి భానుబి బేగం మాట్లాడుతూ కష్టకాలంలో తమ కష్టాలు, అవసరాలు తెలుసుకుని తమ ఇంటి వద్దకే వచ్చి నిత్యావసర సరుకులను సరఫరా అందించినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. డి ఖాదర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పింఛన్ పంపిణీ పింఛన్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతే గాక ఈ ఫోటో పబ్లిసిటీ కోసం కాదని పది మందికి చూసి సహోదరులు ఆమెకు సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి జిలాని, ఖాదర్, హుస్సేన్, మాజీ ఎంపీటీసీ హబీబుల్లా, అలీషా, న్యామతుల్లా, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు టీడీపీతోనే భరోసా

### ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 20)
మత్స్యకారులకు తెలుగుదేశం పార్టీతోనే వారి జీవితాలకు భరోసా ఉంటుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం మాచర్ల మండల పరిధిలోని అణుపు జలాశయంలో 10 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో చేప పిల్లలను విడుదల చేసి మత్స్య సంపదను పెంపొందించి మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మత్స్యకార సొసైటీలను బలోపేతం చేసేందుకు అనే కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే మత్స్యకారులకు ఆధునిక బోట్లు వలలు ద్విచక్ర వాహనాలను సబ్సిడీపై అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మత్స్యకారులకు నివాస స్థలాలు ఇవ్వడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గృహాలు మంజూరు చేస్తుందన్నారు. ప్రతి ఒక్క మత్స్యకారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ సంఘం నాయకులు సభ్యులు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

### 21 మందికి రూ.24.45 లక్షల విలువ కలిగిన చెక్కులు అందజేత

### ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 20)
రాష్ట్రంలో వైద్య ఖర్చులు భరించలేక ఏ ఒక్కరూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ఆదుకుంటున్నాడని మాచల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ఆదివారం కారంపూడి మండల కేంద్రంలో నియోజకవర్గం పరిధిలోని 21 మంది లబ్ధిదారులకు గాను రూ.22,44,589 విలువ కలిగిన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే జూలకంటి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తుందని అన్నారు. ఆర్థిక కారణాలతో అనారోగ్య బారిన పడ్డ ప్రజలు ఇబ్బందులు పడకూడదని వారికి ప్రభుత్వం నుండి తగినంత సహాయ సహకారాలు అందించాలని కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన ట్రెయిన్ కంపార్ట్‌మెంట్ హొటల్ నమూనా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 20)

రైలు ద్వారా కార్లు, లారీలు ఇలా అనేక రకాల వాహనాలను ఇతర ప్రదేశాలకు సరఫరా చేయడం సాధారణంగా చూస్తూ ఉంటాం... కానీ లారీ ద్వారా రైలును తరలించడం అరుదుగా చూస్తుంటాం...ఇటువంటి దృశ్యం ఒంగోలు పట్టణంలో ప్రజలను కనువిందు చేసింది. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ట్రెయిన్ కంపార్ట్మెంట్ తో ఓ హెూటల్‌ను ఏర్పాటు చేయడం కోసం లారీ ద్వారా తీసుకువచ్చిన ట్రెయిన్ కోచ్ ను నగర ప్రజలు ఆసక్తిగా తిలకించారు. వాహనం పై రైలు రావడం ఏంటి అంటూ అందరూ ఆశ్చర్యంతో ఆ దృశ్యాన్ని తమ నయనాలతో వీక్షించారు.






# కలాం అవార్డు అందుకున్న రఘు ప్రదీప్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 20)

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభా పురస్కారాన్ని గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఒంగోలు మండలం కరవది వివేకానంద విద్యావిహార్ కరస్పాండెంట్ ఎన్‌విఎస్ రఘు ప్రదీప్ అందుకున్నారు. ఆదివారం గుంటూరు ఏసీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు చేతుల మీదుగా రఘు ప్రదీప్ అవార్డు అందుకున్నారు. గత 30 సంవత్సరాలుగా సైన్సు ఉపాధ్యాయుడిగా చేస్తున్న సేవలకు గుర్తింపు గాను, ప్రతి ఏడాది జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గ్రామీణ ప్రాంతంలో విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు గాను ఈ అవార్డు అందుకున్నారు కార్యక్రమంలో, మలినేని గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్స్ చైర్మన్ మలినేని పెరుమాళ్ గుంటూరు ఏసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే మోజెస్, గుంటూరు లా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అమృత వర్షిని, నాగార్జున విశ్వవిద్యాలయబోర్డు సభ్యులు డాక్టర్ వి కన్నా మాస్టర్, అపుష్మ రాష్ట్ర జాయింట్ ట్రెజరర్కాటూరి వెంకటేశ్వరరావు, అప్సా స్టేట్ కొచెర్మన్ మేకల రవీంద్రబాబు, ఎస్‌పిఎన్‌టిఓ రాష్ట్ర అధ్యక్షుడుడాక్టర్ నాగయ్య, తదితరులు పాల్గొని అవార్డు అందజేశారు.




# వార్డు మెంబర్‌గా గెలవగలవా...?

### సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తాను
### మండల టిడిపి కన్వీనర్ కి వైసీపీ సర్పంచ్ సత్తిరెడ్డి సవాల్
### చేతనైతే సవాల్ స్వీకరించు
### లేదంటే మా ఎమ్మెల్యేని విమర్శించడం మానుకో



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, అక్టోబర్ 20)

యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్‌ని పుల్లలచెరువు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్ పత్రిక ప్రకటన ద్వారా విమర్శించిన విషయంపై ఆదివారం పుల్లలచెరువు మండల కేంద్రంలో వైసీపీ నాయకులు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం వైసీపీ నాయకులు పలువురు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పయ్యావుల ప్రసాద్ ఎమ్మెల్యేపై చేసిన విమర్శలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఎక్కడి నుంచో వచ్చి ఒక వార్డ్ మెంబర్ కూడా గెలవని నీవు మా ఎమ్మెల్యేని విమర్శించడం హాస్యంగా ఉందని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో వార్డ్ మెంబర్‌గా పోటీ చేసి గెలవగలవా ఒకవేళ నీవు అలా గెలిస్తే నేను సర్పంచి పదవికి రాజీనామా చేస్తా అని చాపలమడుగు సర్పంచి సత్తిరెడ్డి ఘాటుగా సవాల్ విసిరారు. ఎన్నికల వేళ కూటమి నాయకులు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యే మాట్లాడితే ప్రభుత్వ వైఫల్యాన్ని పక్కదారి పట్టించేందుకు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని పయ్యావుల ప్రసాద్ పై మండిపడ్డారు. మీ మీద మీ పార్టీ నాయకులే మీ అక్రమాల గురించి సోషల్ మీడియా ద్వారా బట్టబయలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బ్రాంది షాపుల విషయంలో, బియ్యం మాఫియా విషయంలో నివ్వు నెలకు అక్రమంగా ఎంత సంపాదిస్తున్నది ప్రజలందరికీ తెలుసని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకుడు ఉడుముల శ్రీనివాసరెడ్డి మండల నాయకులు కోటిరెడ్డి, సత్తిరెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి,రోశిరెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, గొడుగు అంజి, కాశయ్య, గంగరాజు, వాసు, యాకోబు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సచివాలయ ఎంప్లాయి పై వార్డ్ కౌన్సిలర్ చేసిన దాడిని ఖండించిన సిఐటియు



(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి, అక్టోబర్ 20)

వెంకటగిరి పట్టణ పరిధి తొమ్మిదవ సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న సాయి కుమార్ పై ఐదో వార్డ్ కౌన్సిలర్ నారి శేఖర్ దాడి చేయడాన్ని సిఐటియు వెంకటగిరి కమిటీ తీవ్రంగా ఖండించింది. ఆదివారం ఆరవ మంజుల అధ్యక్షతన వెంకటగిరి కాశీపేట ఏరియాలోని సిఐటియు ఆఫీసు వద్ద మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెఃగయ్య , ఆరవ మంజుల మాట్లాడుతూ కౌన్సిలర్ సచివాలయ ఎంప్లాయి పై చేసిన దాడిని సిఐటియుగా తీవ్రంగా ఖండిస్తున్నమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధులు నిర్వర్తించడంలో తప్పు చేసి ఉంటే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అతనిపైచర్యలు తీసుకునే విధంగా చేయాలేగాని దాడి చేయటం ఏంటి అని ప్రశ్నించారు.ప్రభుత్వ ఉద్యోగులపై అధికార పార్టీ వారు కానీ ప్రతిపక్ష పార్టీ వారు కానీ ఎవరైనా కూడా చట్ట విరుద్ధంగా దాడులు చేయడం అనేది కరెక్ట్ కాదని అన్నారు. నిరసన తెలియజేయండి లేదంటే ధర్నా చేయండి లేదంటే తన అధికారం ఉపయోగించి ఇక్కడి నుంచి ట్రాన్స్ఫర్ చేయించండి, లేదంటే సస్పెండ్ చేయించండి,అంతేగాని దాడి చేయడం అనేది. దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా ఉండి చట్టాన్ని తన చేతిలోకి తీసుకొని దాడి చేయడం అనేది చట్టరీత్యా నేరమని అన్నారు. బలమున్నవాడిదే రాజ్యమైతే చట్టాలు కోర్టులు రాజ్యాంగం ఇవన్నీ ఎందుకని అన్నారు. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వ ఉద్యోగి పై దాడి చేసిన వార్డు కౌన్సిలర్ శేఖర్ పై ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గారు జోక్యం చేసుకొని తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పి సుబ్రహ్మణ్యం, ఉదయ భాస్కర్, నాగరాజు, నాగమణి, గీత, పి మణి, ఆటో కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి దొరబాబు అధ్యక్షులు సుబ్బరామయ్య, కెవిపిఎస్ నాయకులు నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య, మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులు కార్తీక్, సిఐటియు నాయకులు రవి, స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 20)

కారంపూడి మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. కారంపూడి మండలం వేపకం పల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు అనంతరం పెద్ద కొదమగుండ్ల గ్రామంలో కూడిన సిమెంట్ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గాదెవారిపల్లె గ్రామంలోమహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్లకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో వడిదుడుకులు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని రెండు కళ్ళు లాగా ముందుకు తీసుకు వెళ్తూ ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష హెూదా లేని రాజకీయ నాయకులు పార్టీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. ఎన్ని విమర్శలు చేసిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ పల్లె పండుగ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, తెలుగుదేశం జనసేన బిజెపి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 20)

మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామమునకు చెందిన నక్కా శ్రీనివాసులు ఆదివారం తన ఇంటి వద్ద గల కూల్ డ్రింక్ నందు అక్రమంగా మద్యం అమ్ముటకు ప్రయత్నం చేస్తుండగా ఉలవపాడు ఎస్ఐ కె అంకమ్మ తన సిబ్బందితో నక్కా శ్రీనివాసులును అదుపులోకి తీసుకున్నారు. అతని దగ్గర ఉన్న అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# రాపూరు మాజీ సమితి అధ్యక్షులకు కాకాణి నివాళి





(షణ్ముఖ వెలుగు, వెంకటగిరి ఇన్‌ఛార్జి, అక్టోబర్ 21)

నెల్లూరు నగరంలో రాపూరు మాజీ సమితి అధ్యక్షులు, రాపూరు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాపకన్ను రాజశేఖర్‌రెడ్డి భౌతికకాయాన్ని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆదివారం వారి నివాసంలో సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# చేజర్ల నేతలతో దేవదాయ శాఖ మంత్రి ఆనం భేటీ



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 20)

నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో చేజర్ల మండల పార్టీ నాయకులతో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విస్తృస్థాయి సమావేశం నిర్వహించారు. చేజర్ల మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు పార్టీ సభ్యత్వ నమోదు పై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నామని ఆనం తెలిపారు. ఈ కార్యక్రమానికి చేజర్ల మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలు తొలగించి కాలువలకు శాశ్వత పరిష్కారం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 20)





ఒంగోలు నగరంలోని మస్తాన్ దర్గా సెంటర్, పాత కూరగాయల మార్కెట్ దగ్గర గల మెయిన్ రోడ్డు వర్షం పడినప్పుడు రోడ్ పై నీరు నిల్వ ఉండకుండా కాలువలోకి పోయే విధంగా, మిషనరీ సాయంతో అక్కడ ఉన్న ప్రధాన కాలువకు మరికొన్ని హెూల్స్ వేస్తున్న పనులను నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. కమిషనర్ మాట్లాడుతూ శనివారం ఉదయం కురిసిన వర్షానికి మస్తాన్ దర్గా సెంటర్ దగ్గర వర్షపు నీరు భారీగా నిలిచిపోయినదని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటం తమ దృష్టికి వచ్చిందని, ఇందుకు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగంతో సంయుక్తంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి తాత్కాలిక పద్ధతులతో వర్షం నీరు వెళ్లేందుకు మార్గంను ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. త్వరలో నగరపాలక సంస్థ యొక్క కౌన్సిల్ యొక్క అనుమతి తీసుకొని ఆ ప్రాంతంలో గల అక్రమ కట్టడాలను తీసివేసి శాశ్వత పరిష్కారం చూపి కాలువలను ఏర్పాటు చేయడం జరుగుతుందని కమిషనర్ వెంకటేశ్వరరావు నగర ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తోపాటు, ఇంజనీరింగ్ విభాగం వారు టౌన్ ప్లానింగ్ విభాగం, శానిటేషన్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# మానుకొండ శ్రీనివాసరెడ్డికి అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డ్

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, అక్టోబర్ 20)




మండలంలోని ముటుకుల గ్రామంలోని సిద్ధార్థ హైస్కూల్ డైరెక్టర్ మానుకొండ శ్రీనివాస రెడ్డికి అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డును ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అందజేశారు. ఇంటర్నేషనల్ టీచర్స్ డే సందర్భంగా అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆదివారం నాగార్జున యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనకబడి ఏరియాలో పేద విద్యార్థులకు ఉన్నతస్థాయి విద్యను అందించినందుకు నన్ను గుర్తించి ఈ అవార్డును అందించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును అందుకునందుకు గర్వంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డు వలన నా బాధ్యత ఇంకా పెరిగిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, బంధుమిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# నకిలీ పోలీస్ చేతిలో మోసపోయిన దళిత బాలికకు దక్కని పోలీసు న్యాయం


### డీఎస్పీకి ఫిర్యాదు చేసి రెండు వారాలైనా కేసు కట్టని వైనం

### ఎస్సీ, ఎస్టీ కేసు కట్టకుండా లిట్మస్ టెస్టుల పేరుతో

### మళ్ళీ మళ్ళీ బాధితురాలితో ఫిర్యాదు రాయించిన రూరల్ సీఐ శ్రీకాంత్

### దళిత నేత నీలం నాగేంద్రరావు ఆగ్రహం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 20)





నకిలీ పోలీస్ చేతిలో అత్యాచారానికి గురైన దళిత బాలికతో లిట్మస్ టెస్ట్ పేరుతో మళ్లీ మళ్లీ ఫిర్యాదు రాయించి ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాధితురాలని వేధిస్తున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్ర విలేకరులతో మాట్లాడారు. 2023 ఏప్రిల్లో నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తకోట గ్రామానికి చెందిన దళిత బాలిక స్కూటీపై ఇంటికి వెళ్తుండగా పోలీసు దుస్తులతో దారికాచిన షేక్ రసూల్ బాషా అత్యాచారం చేసాడన్నారు. దుస్తులు లేని ఫోటోలను యూట్యూబులో పెడతానని బెదిరించి అనేకమార్లు అత్యాచారం చేసి, ఆ బాలిక గర్భం దాల్చేలా చేసాడన్నారు. శరీరంలో మార్పులను గుర్తించిన తల్లి నిలదీయడంతో, ఆ బాలిక రసూల్ బాషా గురించి తన తల్లికి తెలిపిందన్నారు. రసూల్ భాషాకి బాలిక తల్లి ఫోన్ చేసి మాట్లాడడంతో, తాను సిఐఎస్ఎఫ్ ఉద్యోగినని, తనది గుంటూరు జిల్లా పెదనందిపాడు గ్రామమని, తాను ఆ బాలిక వివాహం చేసుకుంటానని నమ్మబలికాడన్నారు. బాలిక తల్లిని నమ్మించి బంగారం డబ్బు తీసుకున్నాడన్నారు. 2024లో దళిత బాలికకు మగ బిడ్డ జన్మించాడన్నారు. ఈ క్రమంలో బాధితురాలు తన కుటుంబ సభ్యులతో కలిసి అక్టోబర్ 7న ఒంగోలు డిఎస్పీకి ఫిర్యాదు చేసిందన్నారు. బాధితురాలని డీఎస్పీ విచారించి, కేసు నమోదు చేయాలని ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ ని ఆదేశించారన్నారు. అయితే రూరల్ సీఐ శ్రీకాంత్ ఈరోజు వరకూ కేసు నమోదు చేయకుండా, బాధితురాలిని లిట్మస్ టెస్టుల పేరుతో వేధించారన్నారు. బాధితురాలితో మళ్ళీ మళ్ళీ ఫిర్యాదు రాయించి, లిట్మస్ టెస్ట్ చేస్తున్నామని రూరల్ సీఐ శ్రీకాంత్ చెప్పటం, బీకాంలో ఫిజిక్స్ చదివానని విజయవాడ మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ చెప్పినట్టుగా ఉందని నాగేంద్ర ఎద్దేవా చేశారు. ఏదైనా ఒక ద్రవ పదార్థం ఆమ్లగుణం కలిగి ఉందా లేక క్షార గుణం కలిగి ఉందా అని తేల్చేందుకు లిట్మస్ అనే పేపర్ మీద జరిపే టెస్టును లిట్మస్ టెస్ట్ అంటారన్నారు. ఈ కేసుకు – ఈ టెస్ట్ కు సంబంధం లేదని, పోలీసులు ఏ టెస్టులూ చేయరనన్నారు. బాధితురాలు ఒక బిడ్డకు జన్మనిస్తే, ఆ బిడ్డకు డిఎన్ఏ టెస్ట్ జరిపి, ఆ బిడ్డ తండ్రి రసూల్ బాషా అవునో కాదో నిర్ధారించాల్సిన ఈ కేసులో, కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ఎలాంటి మెడికల్ టెస్టు చేసేందుకు వీలు లేదన్నారు. నష్టపోయానని వచ్చిన బాధిత బాలిక పట్ల రూరల్ సీఐ శ్రీకాంత్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారన్నారు. బాధితురాలు చేత రెండుసార్లు ఫిర్యాదు రాయించారన్నారు. బాధితులు ఫోన్లో చెప్పినా , నోటితో చెప్పినా కంప్లైంట్ రాసుకోవాల్సిన పోలీసులు, బాధితురాలు స్వయంగా కంప్లైంట్ ఇస్తే, మరలా మరలా ఆమె చేత ఫిర్యాదు రాయించి అవమానించారన్నారు. బాధితులు చదువు లేని వ్యక్తి అయితే రూరల్ సీఐ శ్రీకాంత్ ఎవరి చేత ఫిర్యాదు రాయిస్తారని నాగేంద్ర ప్రశ్నించారు. రసూల్ భాషాను తీసుకొచ్చి విచారించాకే కేసు కడతామని చెప్పిన పోలీసులు, రసూల్ భాషాని తీసుకొచ్చాక కూడా కేసు కట్ట లేదన్నారు. శనివారం రసూల్ బాషాని ఒంగోలు తీసుకొచ్చి, మరలా నాగులుప్పలపాడు తీసుకువెళ్లారని, సంతనూతలపాడు ఎమ్మెల్యే నాగులుప్పలపాడు వచ్చారని కేసు నమోదు చేయకుండా ఆపారన్నారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు రసూలు భాషను అరెస్టు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు.

# క్రిమిసంహారక మందులు మాకొద్దు ప్రకృతి వ్యవసాయమే ముద్దు

### మహిళా అధికారి సుహాసిని

### రైతులకు దిగుబడి రూపంలో ప్రకృతి వ్యవసాయం







(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, అక్టోబర్ 20)

క్రిమిసంహారక మందులతో నిన్న మొన్నటి వరకు విచికి వేసారిన వ్యవసాయ రైతులకు ఇప్పుడు అదృష్టం గురించి దిగుబడి అధికం అతి తక్కువ ఖర్చుతో ప్రకృతి సేంద్రియ వ్యవసాయం వైపే టంగుటూరు మండలం కందులూరు మర్లపాడు గ్రామాల యావత్ రైతాంగం ప్రకృతి సేద్యమే మాకు ముద్దు అని బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ వారి ఆధ్వర్యంలో డిస్టిక్ మేనేజర్ సుభాషిని ఆదేశాల మేరకు రైతులను ప్రకృతి వ్యవసాయ దిశగా తీసుకెళ్లేందుకు ప్రతి యూనిట్లలో తయారుచేసి ఉంచుకోవాలని సుభాషిని మహిళ రైతులకు, రైతులకు వివరించి చెప్పడం జరిగింది .గ్రామంలోని తాళ్లూరి హరిత యువరైతు 200 లీటర్ల దశపర్ణి కషాయం ప్రకృతి వ్యవసాయ విభాగం వారు సామూహికంగా తయారు చేయించడం జరిగింది. దశ పర్ని కషాయం గురించి ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ తుమ్మలపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ దశ పర్ని కషాయం తయారు చేయుటకు 10 రకాల స్థానికంగా దొరికే ఆకులు, ఆవు పేడ , ఆవు మూత్రం, పసుపు, పచ్చిమిర్చిలతో దీనిని తయారు చేసుకోవాలి. దశ పర్ని కషాయం తయారు కావడానికి 45 రోజుల సమయం పడుతుంది. ఇది అన్ని రకాల పంటలలో పురుగులు , తెలుగులో నివారణకు చాలా చక్కగా ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ పంట కాలంలో రెండుసార్లు పిచికారి చేసుకున్నట్లయితే పురుగులు, తెగుళ్లు నివారణ కోసం ఎంతగానో దోహదపడుతుంది పడుతుంది. రైతు సోదరులందరూ కూడా ఇటువంటి ఖర్చు లేకుండా ఈ కషాయాన్ని తయారు చేసుకోవచ్చు అని తెలిపారు. ఇది ఆరు నెలల వరకు నిలువ సామర్థ్యం కలిగి ఉంటుంది అని తెలిపారు. మేనేజర్ సుభాషిని ప్రత్యేకంగా ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపుతున్న ప్రతి మహిళా రైతుకి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఎంత ఓపిగ్గా పురుషులు స్త్రీలు రైతులు సుభాషిని చెప్పే ప్రతి మాటని విని ఆమె సమక్షంలోని కషాయం తయారు చేసి ఆమెకు వివరించి తెలుపుతున్నారు. మొదటిగా మేనేజర్ సుభాషిని నేర్పిన విషయాలను రైతులు ఎంతో ఓపిగ్గా విని వారు ఆమె స్ఫూర్తితో సేంద్రియ ఎరువులపై ముగుసపటం వ్యవసాయ డిపార్ట్మెంట్కే కాకుండా ఇతర డిపార్ట్మెంట్ల వారు కూడా ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించడం ఎంతో శుభసూచికమని మర్లపాడు కందులూరు గ్రామ రైతులు. ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని డిస్టిక్ మేనేజర్ సుభాషిని రైతాంగం పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రిమిసంహారక మందులు నిన్న మొన్నటి వరకు వాడి అందులో వచ్చి పంట దిగుబడి ఇంటికి తీసుకువచ్చి వాటిని ఆహారముగా తిన్న తర్వాత అనేక రోగాలు కొని తెచ్చుకున్నామని, దానివల్ల ఆసుపత్రులు పాలవుతున్నామని రైతులు సుభాషిని తో చెప్పారు క్రిమిసంహారక మందులు కన్నా ప్రకృతి వ్యవసాయం సేద్యమే మిన్న అని ఆయా గ్రామాల రైతులు మేనేజర్ సుభాష్ నీతో చెప్పడం ఎంతో శుభసూచికమని పలువురు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా ఇతర గ్రామాల రైతులు కూడా మేనేజర్ సుభాషిని ఇచ్చే సలహాలు సూచనలు పాటిస్తూ మేము సైతం మీ అడుగుజాడల్లో అని ముందుకు వచ్చి ఆమె ద్వారా విషయాలు తెలియపరచుకొని ప్రకృతి వ్యవసాయం వైపు యావత్తు ఆయా గ్రామాల రైతులు ముగ్గురు ఎంతో సంతోషంగా ఉంది అంటూ సుభాషిని రైతులతో అంటున్నారు. ఈ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ వెంకట్రావు, ఐసిఆర్‌పిలు సుజాత, మరియమ్మ, త్రివేణి, హరిత, కవిత, జోష్ణ, శృతి, పద్మావతి, ఎన్ఎస్‌జి మహిళలు, మర్లపాడు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలించి న్యాయం చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 20)



ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లుపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ నవంబర్ 18న హలో మాల ఛలో గుంటూరులో జరుగుతున్న లక్ష మాల వినతుల మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ఒంగోలు నియోజకవర్గంలోని గ్రామాల మాలలను చైతన్య పరస్తూ, ఒంగోలు సౌత్ బైపాస్ వెంగముక్క పాలెం జంక్షన్ కూడలిలో ఉన్న హెూటల్ మురళీ కాన్ఫ రెన్స్ హాల్లో ఈ నెల20వ తేదీ ఆదివారం, సాయంత్రం 4గంటలకు జిల్లా దళిత సంఘాల, మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వుమ్మడి ప్రకాశం జిల్లా ఉద్యోగుల సంఘం జేఏసీ కోఆర్డినేటర్ జగన్నాథం మురళీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు వర్గీకరణ, క్రిమిలేయర్ వ్యతిరేక ఉద్యమ కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు , రాష్ట్ర కోఆర్డినేటర్ దండేల. కృష్ణ ,సంయుక్తంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ నవంబర్ 18న ఆంధ్ర ప్రదేశ్ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గుంటూరు లో జరుగు లక్ష మాల వినతుల మహాసభను జయప్రదం చేయాలని అన్నారు. ఈ లక్ష మాల వినతుల కార్యక్రమాన్ని వ్యయ ప్రయాసల కోర్చి నిర్వహిస్తున్న మాల కన్నమనీడు వారసులు, ఆత్మ గౌరవం లోఎవరికీ తలవంచని ఆత్మ గౌరవ ప్రతీక, అంబేడ్కర్ వాది,కన్నమనీడు చరిత్రను ప్రపంచానికి అందించిన రచయిత, ఆంధ్ర ప్రదేశ్ మాల ఉద్యోగుల అసోసియేషన్ వ్యవ స్థాపక అధ్యక్షులు, వర్గీకరణ, క్రిమిలేయర్ తీర్పు వ్యతిరేక ఉద్యోగుల ఉద్యమ కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు దర్శాశి చిరంజీవికి ధన్యవాదములు, జై భీమ్‌లు తెలియజేస్తూ ఉన్నామన్నారు. చిరంజీవి చేపట్టిన లక్ష మాల వినతుల వెల్లువ మహాసభ ను, రాష్ట్రమాల సంఘాల, దళిత సంఘాల ఐక్య ఉద్యమ కార్యాచరణ కమిటీ జయప్రదం చేయడానికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని, ఎంతో శ్రమతో, ఆర్థిక వ్యయంతో చేపట్టిన కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఎరిచర్ల సుబ్రమణ్యం, కో ఆర్డినేటర్ చప్పిడి కోటేశ్వరరావు , మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ దారా అంజయ్య, మాల యువసేన రాష్ట్ర కార్యదర్శి మేడికొండ మురళి, మాల మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ మూరి, ప్రకాశ్, ఉద్యోగ సంఘాల జేఏసీ వుమ్మడి ప్రకాశం జిల్లా చైర్మన్ ఎరిచర్ల సుబ్రమణ్యం, మాల సంఘాల జేఏసీ నాయకులు వేమా బాలకోటి, మట్టిగుంట రామంజి దళిత సంఘాల నాయకులు చప్పిడి డేవిడ్, నాగరాజు, జాన్సన్, అంగళకుర్తి సుబ్బారావు, అంబేద్కర్ యూత్ పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీల అమలే ప్రధాన లక్ష్యం

## దీపావళి కానుకకు ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు
## గ్రామాల్లో అభివృద్ధితో పాటు కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యత
## ఆత్మకూరు అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా
## ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఆలయాల మరమ్మతులకు నిధులు
## పార్టీ సభ్యత్వ నమోదులో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి
## ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొంటాను
## ఆత్మకూరులో అత్యాధునిక వసతులతో ఎన్టీఆర్ భవన్
## చేజర్ల, సంగం మండలాల నాయకులతో విస్తృత సమావేశంలో మంత్రి ఆనం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 20)**

ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్‌సిక్స్ హామీలను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో చేజర్ల, సంగం మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో తమ పార్టీ విజయానికి కారణమైన సూపర్‌సిక్స్ హామీల అమలుకు తమ ముఖ్యమంత్రి కట్టుబడి వున్నారని, దీపావళి నుంచి ఆడపడుచులకు మహాశక్తి స్కీమ్ ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. ప్రణాళికాబద్ధంగా ఒక్కొక్క హామీని నెరవేరుస్తూ సూపర్ సిక్స్‌ను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా మంత్రి చెప్పారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్క కార్యకర్త సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా ఐదు నియోజకవర్గాలను సభ్యత్వ నమోదుకు ముఖ్యమంత్రి ఎంపిక చేసి అబ్జర్వర్లను నియమించారని,అందులో మన ఆత్మకూరు నియోజకవర్గం ఎంపిక కావడం మనందరికి గర్వకారణంగా మంత్రి చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి 100 రూపాయలు ఆన్లైన్ లో చెల్లించాలని చెప్పారు. సభ్యత్వం పొందిన ప్రతి కార్యకర్తకు కూడా రూ.5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. పార్టీలో ఏ చిన్న పదవి పొందాలన్నా సభ్యత్వం తప్పనిసరిగా ఉండాలన్నారు. అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాన్ని పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.

**ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొంటాం**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తాను కూడా పాల్గొంటానని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఒక్కొక్క సోమవారం ఒక్కొక్క మండల కేంద్రంలో అధికారుల సమక్షంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి, సత్వరమే ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి చెప్పారు.

**అన్నిరంగాల్లో ఆత్మకూరు అభివృద్ధికి కృషి**

ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఈ ఏడాది నుంచి బీసీ రెసిడెన్షియల్ బాలికల కళాశాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో మరో వంద పడకలను పెంచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రత్యేకంగా ఆలయాల మరమ్మతులకు రూ. 5 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని, నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు.

దేవాదాయశాఖ మంత్రిగా భగవంతునికి సేవ చేసే అవకాశం దక్కడం మహదానందంగా భావిస్తూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. గ్రామాల్లో పెద్దఎత్తున ఉపాధి హామీ పనులను మొదలుపెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని చెప్పారు. అలాగే మండలానికి ఒకటిన్నర కోటి రూపాయలు సీసీ రోడ్లకు ఉపాధి హామీ పనులు మంజూరయ్యాయని చెప్పారు.

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్‌ల పై చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అలాగే రేషన్ షాప్ దుకాణాల్లో కూడా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 50 గోకులాలను మంజూరు చేశామని చెప్పారు.







**ఆత్మకూరులో ఎన్టీఆర్ భవన్ పేరుతో**
**తెలుగుదేశం పార్టీ కార్యాలయ శాశ్వత భవనం నిర్మిస్తాం**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మే 27 నాటికి ఆత్మకూరులో శాశ్వతంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కంప్యూటర్లు, అర్జీల నమోదు, డేటా ఎంట్రీ, అర్జీల స్టేటస్... పూర్తిస్థాయిలో జవాబుదారీతనం ఉండేలా కార్పొరేట్ స్థాయిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

**పారదర్శకంగా సీఎం పాలన**

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అనేక సరికొత్త నిర్ణయాలతో పారదర్శకంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన సాగిస్తున్నారని మంత్రి చెప్పారు. పారదర్శకంగా టెండర్ల ద్వారా లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి, పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్ రూ. 99 కే అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని సులభతరంగా అమలు చేస్తున్నామని, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఉన్నవారు వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చునని మంత్రి చెప్పారు. ఏ అధికారి కూడా అడ్డుకోరు.... ఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని మంత్రి చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఆత్మకూరు అభివృద్ధితో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం సభ్యత్వ నమోదు ప్రక్రియపై పార్టీ పరిశీలకులు కార్తీక్ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొలెస్ట్రాల్ తగ్గి గుండె ఆరోగ్యంగా ఉండాలంటే వీటిని తినండి



మన శరీరంలో గుండె అతి ముఖ్యమైన అవయవం. ఈ గుండెని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికీ ఉంది. బాడీలో కొలెస్ట్రాల్ పెరిగితే గుండెపై ఎఫెక్ట్ పడుతుంది. అలా పడకుండా ఉండాలంటే ముందు నుంచి జాగ్రత్తలు తీసుకోవాలి. కొలెస్ట్రాల్‌ని తగ్గించుకోవాలి. దీంతో గుండె ఆరోగ్యం కూడా బాగుంటుంది. దీనికోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

**ప్రోటీన్..** మీ డైట్‌లో బీన్స్, చిక్కుళ్ళు, టోఫు వంటి ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్ తీసుకోవడం కూడా మంచిది. దీని వల్ల ప్రోటీన్ బాడీకి అందుతుంది. ప్రోటీన్ కారణంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మరీ ముఖ్యంగా ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్ మంచిదని గుర్తుపెట్టుకోండి. దీంతో పాటు సంతృప్త కొవ్వులని తగ్గించాలి. వీటి బదులు అవకాడో, నట్స్, ఆలివ్ ఆయిల్ హెల్దీ ఫ్యాట్స్ తీసుకోవాలి. ఇది మంచి కొలెస్ట్రాల్‌ని పెంచి చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది.

బాడీలోని కొలెస్ట్రాల్‌ని తగ్గించే పండ్లు..?

**ఒమేగా 3..** చేపలు, అవిసెలు, వాల్‌నట్స్ వంటి ఒమేగా 3 ఎక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవడం గుండె ఆరోగ్యానికి మంచిది. ఒమేగా 3 బాడీలో మంటని తగ్గించి గుండె పనితీరుని మెరుగ్గా చేస్తుంది. కాబట్టి, వీటిని మీరు రెగ్యులర్‌గా డైట్‌లో చేర్చండి.

**ఫైబర్ ఫుడ్స్..** ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్స్ తీసుకోవాలి. దీని వల్ల బాడీలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ ఉత్పత్తి తగ్గుతుంది. దీనికోసం మీరు ఓట్స్, బార్లీ, పండ్లు, ఫైబర్ రిచ్ కూరగాయలు వంటివి తీసుకోవచ్చు. దీనివల్ల జీర్ణ సమస్యలు కూడా తగ్గుతాయని గుర్తుంచుకోండి. యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉండే పండ్లు, కూరగాయలను పుష్కలంగా తినడానికి ప్రయత్నించండి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

**వర్కౌట్..** రెగ్యులర్‌గా వర్కౌట్ చేయడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. వారానికి 150 నిమిషాల ఇంపాక్ట్ వర్కౌట్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి, కొలెస్ట్రాల్‌ని తగ్గించుకుని గుండెని కాపాడుకోవాలంటే రెగ్యులర్ ఎక్సర్‌సైజ్ బెస్ట్.

**బరువు..** గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బరువు మెంటెయిన్ చేయడం కూడా చాలా ముఖ్యం. హెల్దీ ఫుడ్ తీసుకోవాలి. వర్కౌట్ చేయాలి. మంచి లైఫ్‌స్టైల్ ఫాలో అయితే బరువుని మెంటెయిన్ చేయొచ్చు. మీ వయసు, ఎత్తుని బట్టి ఎంత బరువు ఉండాలో డాక్టర్‌ని కనుక్కుని ఆ బరువు మెంటెయిన్ చేస్తే చాలా మంచిది.

# సీతాఫలం గింజల్ని పారేస్తున్నారా.. ఇలా చేస్తే జుట్టు రాలడం తగ్గి ఒత్తుగా పెరుగుతుంది



సీతాఫలాలు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే, చాలా మంది ఆ పండు గింజల్ని పారేస్తుంటారు. అలా కాకుండా ఆ గింజల్ని వాడి అందాన్ని పెంచుకోవచ్చు. ఇది డబ్బు ఖర్చుపెట్టినా రాని రిజల్ట్‌ని ఇస్తుంది. దీనిని అందాన్ని పెంచుకోవడానికి ఎలా వాడాలి.. ఏ విధంగా వాడితే మంచి రిజల్ట్స్ ఉంటాయో తెలుసుకోండి.

**జుట్టుకి..** %సీతాఫల గింజల్లో జుట్టుకి మేలు చేసే చాలా గుణాలు ఉన్నాయి. దీనికోసం గింజల్ని కాస్తా నలగ్గొట్టి కొబ్బరినూనెలో వేయాలి. దానిని వేడి చేయాలి. షాంపూ చేసి ఆరిన తర్వాత జుట్టుకి ఈ నూనెని రాయండి. తర్వాత ఓ టవల్ చుట్టి 30 నిమిషాల తర్వాత జుట్టుని క్లీన్ చేసుకోండి. దీంతో జుట్టు చక్కగా నిగనిగలాడుతూ అందంగా కనిపిస్తుంది.

**జుట్టుని ఒత్తుగా పెంచే టిప్స్..? ?**

**సీతాఫలాల గింజల నూనె..** ఇది మార్కెట్లో కూడా దొరుకుతుంది. మనం కూడా తయారుచేసుకోవచ్చు. దీనిని వాడడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. తలలో చుండ్రు తగ్గుతుంది. దురద దూరమవుతుంది. దీంతో పాటు పాదాల పగుళ్ళు దూరమై పాదాలు సాఫ్ట్‌గా మారతాయి. ఈ నూనెలో మనకి విటమిన్ ఈ గుణాలతో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవన్నీ మన చర్మాన్ని, జుట్టుని ఆరోగ్యంగా చేస్తాయి.

**చర్మానికి..** సీతాఫలాల గింజల నూనెని చర్మానికి రాయడం వల్ల చర్మం అందంగా, కాంతివంతంగా మారుతుంది. ఈ నూనెలోని గుణాల కారణంగా మొటిమలు తగ్గి వృద్ధాప్య లక్షణాలు దూరమవుతాయి. మచ్చలు కూడా తగ్గుతాయి.

**జుట్టు సమస్యలకి..** ఈ ఆయిల్ రాయడం వల్ల జుట్టు సమస్యలు దూరమవుతాయి. దీంతో జుట్టు తెల్లబడడం తగ్గుతుంది. చుండ్రు, దురద దూరమవుతుంది. జుట్టు పొడుగ్గా పెరుగుతుంది. రెగ్యులర్‌గా రాయడం వల్ల బెనిఫిట్స్ ఉంటాయి. అయితే, ఈ ఆయిల్ ముందుగా మీకు పడుతుందా లేదా ప్యాచ్ టెస్ట్ చేసి వాడడం మంచిది..

**ఎలా చేయాలి..** సీతాఫలం ఆయిల్ తయారు చేయడం ఈజీనే. దీనికోసం సీతాఫల గింజల్ని మెత్తగా చేయాలి. దీనిని స్వచ్ఛమైన కొబ్బరినూనెతో కలపండి. అంతే నూనె రెడీ అయినట్లు. దీనిని కావాలనుకుంటే వడగట్టుకోవచ్చు. చర్మానికి అప్లై చేయాలనుకుంటే గింజల్ని మెత్తగా చేయడం ముఖ్యమని గుర్తుపెట్టుకోండి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com